నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | జనవరి 01, 2025 | www.navatelangana.com


## ఆర్థిక సహాయం అందజేత



**నవతెలంగాణ-నాంపల్లి**


మండల పరిధిలోని ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి నల్లగంటి అశోక్ తండ్రి నల్లగంటి వెంకులు సోమవారం రాత్రి మృతిచెందాడు. అశోక్ తల్లి అతని చిన్నప్పుడే చనిపోవడం నేడు తండ్రి కూడా చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు గమనించి హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు అందరూ కలిసి మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.12వేల ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయులకు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీహైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాసరావు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-శాలిగౌరారం**

మండల పరిధిలోని వల్లాల మోడల్ స్కూల్‌లో మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిత్తలూరి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, దామెర్ల కృష్ణయ్య, కుక్కడపు శ్రీనివాసు, శ్రీరాములు,సంధ్య సంగీత, అనురాధ, ఆంజనేయులు, రవి,యూనుస్ తదితరులు పాల్గొన్నారు.




# కొత్త ఆశలతో..



**నవతెలంగాణ-మిర్యాలగూడ**

కొత్త ఆశలు... కొత్త ఆశయాలతో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు 2025 నూతన సంవత్సరాన్ని స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్త వసంతంలోకి అడుగు పెట్టారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటలకు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025 సంవత్సరంలోకి అడుగుపెట్టి ఆనంద డోలికల్లో తేలిపోయారు. అధికారులు.. ప్రజాప్రతినిధులు...యువకులు...నిరుద్యోగులు..మహిళలు గత ఏడాది సాధించిన విజయాలను నెమరేసుకుంటూ కొత్త లక్ష్యాలతో ముందుకు సాగేందుకు సిద్ధమయ్యారు. నూతన సంవత్సరం సందర్భంగా బేకరీ షాపులు కిక్కిరిసాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా కార్మికులు, కర్షకులు, మహిళలు, నిరుద్యోగులు, క్రీడాకారులు మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ నవతెలంగాణ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపింది.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఏరియాస్పత్రి, పీహెచ్‌సీల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

ప్రభుత్వాస్పత్రుల ద్వారా పేద ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వాస్పత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, పట్టణంలోని ప్రకాష్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఏరియాస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న ఔట్ పేషెంట్లు, పీహెచ్‌సీలో ఆరు నెలల్లో నిర్వహించిన ప్రసవాలు, ఇన్ పేషెంట్లు, మాత, శిశు మరణాల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలగడప పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండడం, ఈ ప్రాంతంలో అనేకమంది వీధి కుక్కల బారిన పడటం వంటి వాటిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మోయిన్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీతావాణిల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రసవాల రిజిస్టర్‌ను ఆమె పరిశీలిస్తూ తక్కువ ప్రసవాలు కావడంపై ప్రశ్నించారు. బాగాఅభివృద్ధి చెందిన మిర్యాలగూడ లాంటి ప్రాంతంలో మాత, శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం, అదేవిధంగా ప్రజలు ప్రయివేటు ఆస్పత్రులు, ఆర్ఎంపీల వద్దకు వెళ్లడం బాధాకరమన్నారు. డిసెంబర్ నెలకు సంబంధించిన ప్రసవాల తేదీల రిజిస్టర్‌ను పరిశీలించారు.ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా మంచి సేవలు అందిస్తే ప్రజలు ప్రయివేటు హాస్పిటళ్లకు ఎందుకు వెళతారని ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన రహదారిలో ఇరుకైన గదుల్లో నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ ఇంకా ఎందుకు నిర్మాణాన్ని చేపట్టలేదని ఈఈని,కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. తక్షణమే పీహెచ్‌సీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్ఎస్‌పి, పీహెచ్‌సీ నిర్మాణాలను తక్షణమే చేపట్టవలసిందిగా ఆదేశించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీల సంఖ్య, అవుట్ పేషెంట్లు, సర్జరీలు, ఇన్ పేషెంట్లు తదితర అన్ని వివరాలను యుపీహెచ్‌సీ డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ధరణి పెండింగ్ కేసులపై ఆమె సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దారు హరితో సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు. అవంతిపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసినందున తీసుకోవడం లేదని కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకురాగా, వెంటనే జిల్లా వ్యవసాయ ,పౌరసరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని అవంతిపురం పంపించి వివరాలు తెలుసుకుని ధాన్యం నాణ్యత ప్రమాణాల ఆధారంగా వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మిర్యాలగూడ ఏరియా స్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ లేబర్ రూమ్, జనరల్ వార్డ్ లను తనిఖీ చేసి ఆస్పత్రిలో నిర్వహిస్తున్న డెలివరీలు, తదితర అంశాలపై ఆస్పత్రి సూపరింటిండెంట్ శ్రీనివాస్ సమరత్ తో మాట్లాడారు .మాత శిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహారం తీసుకోవడం,పరీక్షలను సకాలంలో చేయించుకోవడం పై గర్భిణులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రయివేటు ఆస్పత్రి నుండి రోగం ముదిరిన తర్వాత చివరిక్షణంలో ప్రభుత్వాస్పత్రులకు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,అలాంటి రోగులను ప్రయివేటు ఆస్పత్రులకు పంపకుండా చూడాలని ,వాటిని నియంత్రించాలని ఆదేశించారు. ప్రజలు ప్రయివేటు ఆస్పత్రి వైపు వెళ్లకుండా మంచి వైద్య



సేవలను అందించి ప్రభుత్వాస్పత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ ఏరియాస్పత్రిలో 100 డెలివరీలు అవుతున్నాయనితెలుసుకొని ఆస్పత్రిలో 400 వరకు డెలివరీలు నిర్వహించే అవకాశం ఉందని, అందువలన డెలివరీల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ఆమె సూపరింటిండెంట్‌ను, డీప్యూటీ డీఎంహెచ్‌ఓలను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే ఏరియాస్పత్రిలో మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఏరియాస్పత్రికి ఆధునాతన 108 అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,అయితే వాటిని పేద రోగులకు మాత్రమే ఏర్పాటు చేయాలని, ఒకవేళ అలా కాకుండా ప్రయివేటుకు పంపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రి లో కాన్పుల వార్డులో రోగుల సహాయకులు పూర్తి పరిశుభ్రత పాటించడం, హ్యాండ్ వాష్ చేసుకున్న తర్వాతనే లోపలికి అనుమతించాలని సూచించారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ డీఎం హెచ్ ఓ గీతావాణి, తహసీల్దార్ హరిబాబు ,ఎంపీడీవో శర్మ ,ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస సమరత్, వైద్యులు, తదితరులు ఉన్నారు.

# పదేండ్లు గడీల పాలన.. నేడు ప్రజా పాలన

- ఏడాది కాలంలో ఎంతో అభివృద్ధి చేశాం
- భవిష్యత్తులో జిల్లా మంత్రుల సహకారంతో మరింత అభివృద్ధి: ఎమ్మెల్యే వేముల వీరేశం

**నవతెలంగాణ-నకిరేకల్**



ఎన్నో కష్టనష్టాల కోర్చి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది అటుపైన పదేళ్లు తెలంగాణలో గడీల పాలన నడిచింది అది దాటి నేడు ఒక సంవత్సర కాలంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నకిరేకల్ నియోజకవర్గం లో సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ ఏడాది కాలంలో జిల్లాకు అత్యధిక నిధులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గడచిన పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7.5 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోపిడీ చేసిందన్నారు. రూ.500 కోట్లు పెడితే బ్రాహ్మణ వెల్లంల పూర్తయి కనీసం 50 వేల ఎకరాలన్న నీళు పారేవని, రూ.300 కోట్లు పెడితే పిల్లాయిపల్లి , ధర్మారెడ్డి పూర్తి అయ్యేవని, రూ.2 వేల కోట్లు పెడితే ఎస్ ఎల్ బి సి సొరంగం పూర్తి అయ్యేదని, మొత్తం రూ.400 కోట్లు పెడితే జిల్లాలోని ప్రాజెక్టులు అన్నీ పూర్తి అయ్యేవని అన్నారు. కానీ గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తిగా పట్టించుకోకుండా లక్షన్నర కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టిందని, అది కట్టిన రెండేళ్లకే కూలిపోయిందన్నారు. మీరు ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ధర్మారెడ్డి కాల్వకు రూ.129 కోట్లు, పిల్లాయి పల్లికి రూ.90 కోట్లు, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు 30 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ జిల్లా మంత్రులకు ఈ జిల్లా పట్ల పూర్తి నిబద్ధత ఉందని , అభివృద్ధి చేయాలనే పట్టుదల ఉందన్నారు. వీటితోపాటు మూసి ప్రక్షాళన కూడా జరిగి తీరుతుందని, మూసి ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని చెప్పారు. ప్రస్తుతం మూసీలో చేపలు కూడా బతకడం లేదని, అలాంటి నీళ్ళతో వ్యవసాయం ఎలా చేయాలో తెలవక రైతులు తలలు పట్టుకుంటుంటే మూసి ప్రక్షాళన అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి ఉండాలిగా అని అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మూసి ప్రక్షాళన చేయకుంటే నో మెన్ జోన్ గా ప్రకటించాల్సి వస్తుందని చెప్పినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గం 80 శాతం మూసి నీళ్లతోనే సాగవుతుందని, 80 శాతం నీళ్లు ఉపయోగం కాకుంటే ఈ నియోజక వర్గం ఈ ఎడారిగా మారుతుందన్నారు. ఐటిపాముల లిఫ్ట్ కూడా జూన్ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.368 కోట్ల పైచిలుకు రైతు రుణాలు మాఫీ అయ్యాయని, వెయ్యి మందికి పైగా ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి ఇచ్చామని, రూ. 13 కోట్లతో ఆర్ అండ్ బి ద్వారా రోడ్లు వేసామని, పంచాయతీరాజ్ ద్వారా రూ. 53 కోట్లతో రోడ్ల పనులు ప్రారంభించామని, 10 కోట్లు ఎస్ డిఎఫ్ నిధులు తెచ్చామని, మొత్తంగా సంవత్సరకాలంలో రూ.1238 కోట్లు నియోజకవర్గానికి మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి రూ.200 కోట్లు మంజూరయ్యాయని, నూతన సంవత్సరంలో నకిరేకల్ లో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని పూర్తి చేస్తామని, నకిరేకల్ పట్టణంలోని ప్రధాన రోడ్డు కు మరింత సొగసులు దిద్దుతామని, ట్రాఫిక్ సమస్యలను తీరుస్తామని, పూర్తిగా దెబ్బతిన్న గ్రామీణ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. రామన్నపేట మండలంలోని జనంపల్లి, ఇస్కిల్ల, ఉత్త టూరు, మాండ్ర, నార్కెట్ పల్లి వరకు ఉన్న పాత రాచకాల్వ ను పూర్తి చేస్తామన్నారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలో ప్రధానంగా ఉన్న బస్టాండ్ సమస్యను పరిష్కరించేందుకు ఆలోచన చేస్తున్నామని, ఇందులో భాగంగా ప్రస్తుతం మెయిన్ సెంటర్ లో ఉన్న పోలీస్ స్టేషన్ ను బస్టాండ్ కు తీసుకువచ్చి , పోలీస్ స్టేషన్ ఉన్న ప్రాంతంలో బస్టాండ్ నిర్మించేందుకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. త్వరలో కడపర్తి రోడ్డును రెండు లైన్లుగా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డి , బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ లు చౌగోని రజిత శ్రీనివాస్, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ

**నవతెలంగాణ-పెద్దవూర**



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దినపత్రిక నవతెలంగాణ" అని ఎస్ఐ వీరబాబు అన్నారు. మంగళవారం నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నవతెలంగాణ దినపత్రిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికితీసి అధికారులకు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడకు ఎస్పీ స్థాయి అధికారిని నియమించాలి



**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు అవసరమైన అన్ని అర్హతలు,అవకాశాలు ఉన్నా జిల్లా కాలేదని , జిల్లా స్థాయి హోదాగా గుర్తించి ఐఏఎస్ ,ఐపీఎస్ అధికారులను నియమించాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు మారం శ్రీనివాస్,మాలోథ్ దశరథ్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కొత్త సంవత్సరం దృష్టిలో పెట్టుకొని విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోనే జిల్లా ఏర్పాటు సందర్భంగా అన్యాయానికి గురైన మిర్యాలగూడ ప్రత్యేక ప్రాంతంగా గుర్తించి అధికారులు నియమాకంతో పాటు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. విస్తృత పరిధి,వివిధ సమస్యలు నెలకొన్న మిర్యాలగూడలో ఎస్పీ స్థాయి అధికారి నియామకం మూలంగా అందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు.దేవరకొండ వంటి ప్రాంతాలలో ఎఎస్పీ స్థాయి అధికారికి నియమించారని మిర్యాలగూడలో ఎస్పీ స్థాయి అధికారి నియామకం చేయాలని సూచించారు. తద్వారా ప్రజలు తమ సమస్యకు ఇక్కడే చెప్పుకునే అవకాశం ఏర్పడుతుందని,పరిపాలన సౌలభ్యం ఏర్పాటుతో పాటు ప్రజల వ్యయ ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాలకు వెళ్లే భారం తగ్గుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు, కోలా సైదులు,అంజయ్య, కుక్కల సతీష్ గౌడ్, జోసెఫ్,నగేష్, శ్రీధర్ ,మురళీ, సైదనాయక్, ఉషనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

**నవతెలంగాణ-క్లాక్‌టవర్**

బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్గొండ మండలం పాతూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మహేశ్వరం యాదయ్య గత ఆగస్టు నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉన్నందున ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కును మంగళవారం మృతుని భార్య మహేశ్వరం సుగుణమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను అన్ని రకాలుగా ఆదుకుంటుందని తాము ఆ కుటుంబానికి అన్ని రకాలుగా అండదండగా ఉంటామని తెలిపారు.బాధిత మహిళ మహేశ్వరం సుగుణమ్మ మాట్లాడుతూ తమకు ప్రమాద బీమా రూ. 2లక్షల చెక్కు అందించడం తమ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని తమకు ఏ ఆధారం లేని పరిస్థితులలో పార్టీ తమను ఆదుకోవడం తమకు కొంత వెసులుబాటు కలిగించిందన్నారు. ఇందుకు కేసీఆర్‌కు, భూపాల్‌రెడ్డిలకు రుణపడి ఉంటామని, ఎల్లప్పుడు వారికి కృతజ్ఞతగా ఉంటామన్నారు. అదేవిధంగా తమకు సహకరించిన మండలఅధ్యక్ష, కార్యదర్శులు దేప వెంకట్‌రెడ్డి, బడుపుల శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదగోని లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మాధగోని శ్రీను, సింగిల్ విండో డైరెక్టర్ ధోటి అంజయ్య, మాజీ వార్డు సభ్యులు, గడగోటి శీను గడగోటి నరసింహ పుట్టా లింగ స్వామి సోషల్ మీడియా ఇంచార్జ్ పుల్లెంల శివ సీనియర్ నాయకులు బెల్లంకొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.



# షరతుల్లేకుండా వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

**నవతెలంగాణ-నకిరేకల్**




ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో వ్యకాస ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12000 ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీలో వంద రోజుల పని పొందినవారై ఉండాలని, ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్ పుస్తకం ఆధారంగా ఆ పథకానికి ఎంపిక చేయబోతున్నట్లు పత్రికలో వస్తున్న వార్తలతో వ్యవసాయ కార్మికులు గందరగోళ పరిస్థితికి గురవుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో విధివిధానాలు రూపొందించే ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీతో సంబంధం లేకుండా కార్మికులకు రూ. 12 వేలు ఇవ్వాలన్నారు. లబ్దిదాలను కుదించే చర్యలకు స్వస్తి చెప్పాలన్నారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు కాశీరాం, బీసీ సంఘం జాతీయ నాయకులు కారంగుల యాదగిరి, రైతు సంఘం జిల్లా నాయకులు మర్రి వెంకటయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటేపాక కృష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటే పాక వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మక్కా బుచ్చి రాములు, డెంకెల లింగయ్య, మర్రి బక్కయ్య, ఆదిమల్ల నాగయ్య, కెవిపిఎస్ నాయకులు వంగూరి వెంకన్న, రిటైర్డ్ పెన్షన్స్ దారుల సంఘం నాయకులు పుణ్యమూర్తి లింగయ్య, కందికంటి జానయ్య పాల్గొన్నారు.



# దళిత ఉపాధ్యాయునిపై దాడి హేయమైన చర్య

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

**నవతెలంగాణ-క్లాక్‌టవర్**

కులం, మతం, భక్తి ముసుగులో మతోన్మాద శక్తులు మూక దాడులకు పాల్పడుతున్నారని ఇలాంటి దాడులను సామాజిక ప్రజాసంఘాలు, ప్రజాతంత్ర వాదులు ఖండించడంతోపాటు ప్రతిఘటించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. మంగళవారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ సుభాష విగ్రహం వద్ద నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబుద్దులు నేర్పే గురువులను పూజింపాల్సింది పోయి తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు దళితుడు రాములు పైన దాడీ చేసి అవమానపరిచి అందరి కాళ్ల మొక్కించుకోవడం హేయమైన చర్యన్నారు. దాడి చేసిన వారందరిపైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో దళితులపైన రోజురోజుకి దాడులు దౌర్జన్యం పెరిగి పోతున్నాయన్నారు. స్వయంగా కేంద్ర హోం మంత్రి అమితాషా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానపరిచిన తర్వాత మతోన్మాద దాడులు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపక లాక్ష్మినారాయణ, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహ, బొల్లు రవీందర్, ఎంవీఎస్ ట్రస్ట్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, గీత సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న నాయకులు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, సీఐటీయూ నాయకులు అవుటా రవీందర్, ఉప్పల గోపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టైపిస్ట్ ,అసిస్టెంట్ , రికార్డు అసిస్టెంట్ ఉద్యోగాల రాత పరీక్ష వాయిదా

**నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి**

నల్లగొండ జిల్లా న్యాయసేవాధికార సంస్థ నందు టైపిస్ట్ ,అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ ఉద్యోగాల కొరకు ఈనెల 4 జరగాల్సిన రాత పరీక్షను 18 కు వాయిదా వేసినట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఓఎంఆర్ పద్ధతిలో రాత పరీక్ష షెడ్యూల్ రికార్డు అసిస్టెంట్ ఈ నెల18న ఉదయం గం 11.00 నుండి 12.30 వరకు , టైపిస్ట్ ,అసిస్టెంట్ 18న మధ్యాహ్నం 3.00 నుండి 3.40 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం https://nalgonda.ecourts.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | జనవరి 01, 2025 | www.navatelangana.com

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి

**నవతెలంగాణ-మఠంపల్లి**



ప్రభుత్వాలు మారిన మత్స్య కార్మికుల బతుకులు మారలేదని, వారిసమస్యలు పరిష్కారం కావడం లేదని మత్స్యకార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో మత్స్యకార్మికుల మార్కెట్లను పరిశీలించి మాట్లాడుతూ మండలకేంద్రంలో చేపల మార్కెట్ లేక రోడ్లపైనే చేపలు అమ్ముకునే దుస్థితి వచ్చిందన్నారు.గత ప్రభుత్వాలు మత్స్య కార్మికులను ఆదుకుంటామని చెప్పి మోసం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో చింతల రాములు, కర్నే నాగమణి, కర్నేనర్సయ్య, జొన్నలగడ్డనాగమణి, చింతలవెంకటమ్మ బొమ్మకంటి నాగమణి, చింతల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు పోరాడాలి

**నవతెలంగాణ-మఠంపల్లి**



సమసమాజ స్థాపన కోసం విద్యార్థులంతా పోరాటం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఎం.రాజు అన్నారు. మంగళవారంమట్టంపల్లి మోడల్ స్కూల్లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 కేరళలో త్రివేండ్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని, నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించిన సంఘ మన్నారు. ఈకార్యక్రమంలో గిరిజనసంఘం జిల్లా అధ్యక్షులు మాలోతుబాలునాయక్, ప్రశాంత్, జీవన్, వినోద్, రాము, అమృత, అంకిత,సౌదీమియా, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏండ్లు పోలీసు శాఖలో సేవలందించడం అభినందనీయం

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- ఉద్యోగవిరమణ పొందిన ఎస్ఐ కుశలవ

**నవతెలంగాణ-సూర్యాపేట**

పోలీసు డిపార్ట్మెంట్ నందు 40 ఏండ్ల 5 నెలల పాటు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం, అభినందనీయమని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో యసైగా విధులు నిర్వర్తిస్తున్న కుశలవ ఉద్యోగవిరమణ పొందిన సందర్భంగా మంగళవారం స్థానిక యస్పీ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజం అని అన్నారు. విధుల నిర్వహణలో ఉన్న అనుభవాన్ని కొత్తగా విధుల్లో చేరిన వారికి అందించటానికి అందుబాటులో ఉండాలని కోరారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలనిఅని, ప్రజా సేవలో పాల్గొనాలని పేర్కొన్నారు.అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్థాయి సిబ్బందికి సలహాలు సూచనలు ఇస్తూ పోలీస్ శాఖలో విలువైన సేవలు అందించాలని కొనియాడారు.




కుశలవ కు పుట్టినరోజు శుభాకంక్షలు తెలిపిన పోలీసు అధికారులు

ఉద్యోగవిరమణ రోజునే తన పుట్టినరోజు కావడంతో కుశలవ తో కేక్ కట్ చేయించి యస్పీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై కుశలవ మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉన్నతాధికారుల సహకారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్యోగానికి గురైయ్యారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ రవి,ఏ.ఆర్ డిఎస్పీ నరసింహ చారి,ఏ.ఓ మంజు భార్గవి,సిఐ లు రాజశేఖర్, వీర రాఘవులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం,డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ హరిబాబు, పోలీసు సంక్షేమ సంఘం సెక్రెటరీ వెంకన్న, రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం నాయకులు కృష్ణారెడ్డి, రంగా రెడ్డి, అబ్దుల్లా, గాలి శ్రీను, కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తపడాదిలో సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

- మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**నవతెలంగాణ-సూర్యాపేట**



2025 సంవత్సరంలో అందరి జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలని సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకరికొకరు మంచిని పంచుతూ ఐక్యతను పెంచుకు ందామని తెలిపారు.అర్థరాత్రి దాకా రోడ్లపై చక్కర్లు కొట్టకుండా కుటుంబ సభ్యులతో వేడుకలు జరుపుకోవాలని కోరారు. 2024 అంతా శూన్యమే అని కాంగ్రేస్ ప్రభుత్వం ఆశలే మిగిల్చిందని విమర్శించారు. 2025 లోనైనా కనువిప్పు కలిగి అభివృద్ధికి అడుగులుపడాలని పేర్కొన్నారు. మార్పు.. మార్పు..అని చెప్పిన రేవంత్ ప్రభుత్వం పేర్లు మార్పుకే పరిమితమైందని తెలిపారు. పదేండ్ల కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా ఒరిగిందేమి లేదని పేర్కొన్నారు. తెలంగాణకు కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని తెలిపారు. కెసిఆర్ అనే పదం ప్రజల గుండెల్లో చెరగని ముద్రఅని పేర్కొన్నారు. సూర్యాపేట అభివృద్ధికి నిధులు బంద్రైనయ్ అని తెలిపారు.ఐటీ హబ్ అడ్రస్ మాయమైందని హామీల ఊసే కరువైందని పేర్కొన్నారు. ప్రజలంతా ఏకమయ్యే సమయం అసన్న మైందన్నారు. అర్థం లేని ఆరోపణలు పేర్ల మార్పులతోనే ఏడాది గడిచిందని పేర్కొన్నారు. ఇకనుంచైనా ఆరోపణలు మాని అభివృద్ధి పై దృష్టి పెడితే బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ రంగ ప్రయివేటీకరణను ఆపాలి

- చండీగఢ్ విద్యుత్ కార్మికులపై ఎస్మా ను ఎత్తివేయాలి
- స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్

**నవతెలంగాణ-సూర్యాపేట**



కేంద్ర ప్రభుత్వం విద్యుత్ జనరేటర్, ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించేదుకు ప్రయత్నం చేస్తుందని దీనివల్ల ప్రజలు కార్మికుల ఉద్యోగులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని స్టాఫ్అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. సీఐటీయూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా విద్యుత్ కార్మికుల పోరాటానికి సంఘీభావంగా మంగళవారం తెల్లవారు జామున స్థానిక ఆర్టీసీ డిపోలో బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ డిమాండ్ల హక్కుల కోసం సమ్మె చేస్తున్న చండీగఢ్ విద్యుత్ కార్మికులపై ఎస్మా విధించడం దుర్మార్గమన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు గుండు, రమేష్, ఉప్పు లక్ష్మయ్య, పిచ్చయ్య, వేమారెడ్డి, వీరు, వినోద్, వెంకన్న, సతీష్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## సొంత స్థలం ఉన్నవారికి తొలి ప్రాధాన్యం

**నవతెలంగాణ-హుజూర్నగర్**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురపాలికల్లో వేగవంతంగా జరుగుతుంది.ఇప్పటికే దాదాపు 90శాతం పూర్తయినట్లు తెలిసింది.అధికారులు మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల వారీగా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి యాప్లో నమోదు చేస్తున్నారు.అద్దె ఇంట్లో ఉంటూ సొంతంగా స్థలం ఉన్నవారికి తొలి ప్రాధాన్యం దక్కే అవకాశం ఉంది.మొత్తం సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలో 61 వేలా 377 మంది నూతన ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో ఇప్పటివరకు పురపాలక సిబ్బంది 55 వేలకు పైగా దరఖాస్తుదారులను సర్వే చేశారు.ఆన్లైన్లో నమోదు చేశారు.మొత్తం జిల్లావ్యాప్తంగా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో 26 వేల 599 దరఖాస్తులు రాగా కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 14 328 హుజూర్నగర్ మున్సిపాలిటీలో 8739 తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 5341 నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 3370 దరఖాస్తులు వచ్చాయి. స్థలం ఉన్న లబ్దిదారున్ని ఆ స్థలంలో నిల్చోబెట్టి ఫొటో తీస్తున్నారు. ముఖ్యంగా మూడు నాలుగు వాహనాలు ఉన్న కుటుంబాలు వ్యవసాయ యంత్రాలు ప్రభుత్వ ఉద్యోగాలు ఇతర పథకాల కింద గతంలో ఇంటి నిర్మాణానికి లబ్ధి పొందిన వారు, ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారు, సొంత ఇండ్లు ఉన్న వారు అనర్హులు.సేకరించిన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని అధికారులు తెలియజేస్తున్నారు.సర్వే పూర్తయిన అనంతరం వచ్చిన జాబితాను ఇందిరమ్మకమిటీలకు అందజేస్తారు.కమిటీ సభ్యులు జాబితాలోని పేర్లను పరిశీలించి వారు అర్హులా.. కాదా అనేది నిర్ణయిస్తారు. కమిటీ ఆమోదం తర్వాతనే లబ్దిదారునికి ఇండ్లు మంజూరు అవుతుంది. కమిటీల వారు పార్టీలకు రాజకీయాలకతీతంగా, నిష్పక్షపాతంగా అర్హులైన వారికే ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

## మార్కెట్ యార్డుకు సెలవు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

సమస్త రైతు సోదరులకు, వ్యాపారస్తులకు, గుమస్తాలకు, కార్మికులకు తేది-01-05-2025 అనగా బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా మార్కెట్ యార్డుకు, కార్యాలయానికి సెలవు ప్రకటించనైనదని సెలవు రోజులో మార్కెట్ గేటు తీయబడదని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ వెల్లడించారు. కావున ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి మార్కెట్కు ఎలాంటి సరుకులు తీసుకురాకూడదు. తిరిగి తేదీ:02-01-2025 అనగా గురువారం రోజున ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే మార్కెట్ యార్డ్లోనికి సరుకులను అనుమతించి క్రయ విక్రయాలు జరుపబడును. కావున గమనించగలరన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మెన్ను కలిసిన గాయకులు

**నవతెలంగాణ-తిరుమలగిరి**



తెలంగాణ సాంస్కృతిక సారధి నూతన చైర్మెన్ ప్రజా గాయకుడు గద్దర్ కూతురు డాక్టర్ గుమ్మడి వెన్నెలను హైదరాబాద్ కల్చరల్ కాంప్లెక్స్ మాదాపూర్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సారధి గాయకులు పాలకుర్తి శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. సాంస్కృతిక సారథి ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రజా పాలన ఆరు గ్యారెంటీలు ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

## మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-సూర్యాపేట**

మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా బిఆర్ఎస్ నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు. మంగళవారం స్థానిక 45 వ వార్డులో గండూరి జానకమ్మ రామస్వామి మెమోరియల్ వాటర్ ప్లాంట్ లో నూతన సంవత్సరం సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సహకారంతో గత సంవత్సరం పాటుగా సుమారుగా 200 మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. మహిళలు ఈ కుట్టు శిక్షణ ద్వారా సుమారుగా ప్రతి నెల 10 వేల రూపాయలు సంపాదించుకోవచ్చని పేర్కొన్నారు. ఒక్కో బ్యాచ్ కు 40 మంది చొప్పున 5 బ్యాచులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆసక్తిగల మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## సుధాబ్యాంకు కు ఐఎస్వో సర్టిఫికెట్ ప్రధానం

- అత్యుత్తమ ప్రమాణాల పనితీరుకు సుధాబ్యాంకుకు ఐ ఎస్ వో సర్టిఫికెషన్
- ఐ ఎస్ వో ప్రమాణాల పనితీరుకు సుధాబ్యాంకు కు అంతర్జాతీయ సర్టిఫికేషన్ ప్రధానం

**నవతెలంగాణ-సూర్యాపేట**



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుశాఖలు కలిగి ఉండి, ఇరవై ఐదవ సంవత్సరములో అడుగుపెట్టిన సుధాబ్యాంకు ఐ ఎస్ వో సర్టిఫికెట్ సాధించింది. మంగళవారం స్థానిక బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో హైమ్ అంతర్జాతీయ సర్టిఫికెషన్ సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ ఆలపాటి శివయ్య వారి కంపెనీ తరపున ఈ సర్టిఫికెట్ ను చైర్మన్ మిలా మహదేవ్,మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ లకు అందచేశారు. ఈసందర్భముగా హైమ్ కంపెనీ శివయ్య మాట్లాడుతూ బ్యాంకు యం.డి. సిబ్బంది, పాలకవర్గము పనితీరు రిజర్వు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా అన్ని పాలసీలను, సర్క్యులర్స్ పాటిస్తున్న సుధాబ్యాంకు ను నిశితంగా పరిశిలించి ఈసర్టిఫికెట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈసర్టిఫికెట్ అత్యుత్తమ సాంకేతికత, సృజనాత్మకత, నవ్యత కలిగి ఉన్న శాస్త్రపరిశోదన, ఫార్మ, హస్పిటల్స్ సేవారంగాల వారికి ఇస్తామని తెలియచేశారు.ఈ సందర్భముగా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలు, నూతన సంవత్సర వేడుకలతో పాటుగా ఐ ఎస్ వో సర్టిఫికెట్ ఈ రోజే రావడం అందరికీ ఆనందంగానూ, గర్వంగానూ ఉందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా తమ బ్యాంకు ఎన్నో సేవలు అందిస్తూ క్రమశిక్షణతో నిర్విరామంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మార్పు చేర్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. 25 సంవత్సరాల కాలంలో ఎన్నో కోపరేటివ్ బ్యాంకులు వచ్చాయని కొన్ని దివాలా తీసిన సంఘటనలు ఉండగా తమ బ్యాంకు పాతికేండ్ల ప్రస్థానంలో మరో మైలు రాయిని సాధించిందన్నారు. సుధా బ్యాంకు ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించేందుకు సహకరించిన బ్యాంకు ఖాతాదారులకు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బ్యాంకు చైర్మన్ మిలా మహదేవ్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్లు బోనగిరి భాస్కరు, శంకర్లాల్, ఏపూరు శ్రవణ్ కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, బాణావత్ సుజాత, డాఎం మిలా సందీప్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, వస్త్ర వ్యాపారి గండూరి శంకర్, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్ బోనాల రవీందర్, గాలి శ్రీనివాసునాయుడు, పిట్టల వెంకన్న, బోలిశెట్టి మధు, గండూరి రమేష్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణ, గుండా రమేష్, ప్రొఫెసర్ విద్యాసాగర్, తోట శ్యామ్ ప్రసాద్, బ్యాంకు మేనేజర్లు రవీందర్ రెడ్డి, సైదులు, మాధవి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్లను సకాలంలో పంపిణీ చేయాలి




**నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్**

రాష్ట్రంలో చేయూత పింఛన్లను సకాలంలో పంపిణీ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ఆ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛన్లు సకాలంలో రాక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్దారుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో పింఛన్లు పంపిణీ చేయాలని డిమార్డ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాంబాబు నాయక్, నరేష్ నాయక్, కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నవతెలంగాణ-తిరుమలగిరి**



తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే మందుల సామేలు నూతన సంవత్సర శుభాకాంక్షలు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంట నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని, సంపద సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేస్తానని, నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు, దీవెనలు అందిస్తారని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల్లో కొత్త సంవత్సర సంబురాలు

**నవతెలంగాణ-మునగాల**

పిల్లల నుంచి పెద్దల వరకు నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటున్నారు. గ్రామాల్లోని ప్రజలు కొత్త సంవత్సర సంబురాల్లో మునిగి తేలుతున్నారు.2024 సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు డిసెంబర్ 31వతేదీ సాయంత్రం నుంచే సమాయత్త మవుతున్నారు. ముఖ్యంగా చుక్క ముక్కలకు ప్రాధాన్యత నివ్వడం కనిపించింది.గ్రామాల్లో విచ్చల విడి గొర్రె పొట్టేలు మాంసం విక్రయాలు కొనసాగాయి.సాయంత్రం పూటే యాట పోతులను కోసుకున్నారు.చికెన్ సెంటర్స్ జనంతో కిటకిటలాడాయి. బాయిలర్ కోళ్ళతో పాటు నాటుకోళ్ల గిరాకి కూడా బాగా పెరిగింది.నీసు కూర కోసం మాంసం ప్రియులు క్యూ కట్టారు.వేలకు వేలు ఖర్చులు చేసి మస్తు మస్తు వెరైటిలతో ఎంజాయ్ చేయడం కనిపించింది. ఇంకా వైన్స్ దుకాణాల ముందు మందుప్రియులు బారులు తీరారు. హోటల్ నిర్వాహకులు వంటలతో బిజీ బిజీ అయ్యారు.చికెన్, మటన్ వంటకాలకు ఆర్డర్లు పెరిగి పోయాయి.కొత్త సంవత్సరం వేడుకలకు యువత వారం రోజుల ముందుగానే ప్లాన్ చేసుకుంటున్నారు.ప్రకృతిలో ఎటువంటి మార్పు లేక పోయినా మారుతున్న తేదీ కోసం జనాలు హ్యాపీ న్యూ ఇయర్ పేరు తో రూ.లక్షలు ఖర్చులు చేస్తున్నారు.నూతన సంవత్సర వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా మునగాల ఎస్ఐ ప్రవీణ్కుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.ట్రాఫిక్ నియంత్రణ కోసం బందోబస్తును ఏర్పాటు చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 32 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**నవతెలంగాణ-చిలుకూరు**



32 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్న సంఘటన మంగళవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సురభి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కందుకూరి కోటయ్య తండ్రి రాములు కందుకూరి శ్రీను తండ్రి పెంటయ్య చెడపంగు వెంకటేశ్వర్లు తండ్రి సాంబయ్య కుంభ కోటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలనాడు గ్రామానికి చెందిన పాలపతి వెంకటేశ్వరరావు చెవుల శ్రీను కుంభ వెంకట నాగేశ్వరరావు తాతిరెడ్డి అంజితరెడ్డి ఎనిమిది మంది వ్యక్తులు నారాయణపురం గ్రామానికి చెందిన చిట్టిప్రోలు సీతాపతి ఇంట్లో నిలవ చేసిన 32 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మినీట్రావెల్ బస్సు టాటాస్కార్పియో కారురెండు వాహనాలలో ఎగుమతి చేస్తున్నారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారంతో తనిఖీ నిర్వహించి 64 బస్తాల బియ్యం 32 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాంరెడ్డి ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా పైనపేర్కొన్న వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ-నూతనకల్**

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మం గళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిని పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సామలింగారెడ్డి, జహంగీర్, రంజాన్, దానబోయిన గణేష్, భానుచందర్, బొడ్డుపల్లి మధు తదితరులు ఉన్నారు.

## మెగా హెల్త్ క్యాంపుకు అపూర్వ స్పందన

**నవతెలంగాణ-గరిడేపల్లి**



మిర్యాలగూడ అపోలో రిచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్, రక్తదాన శిబిరానికి గ్రామస్తుల నుండి అపూర్వ స్పందన లభించిందని బోధ సైదిరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు ఉచిత వైద్య శిబిరం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా వృద్ధులకు బీపీ, షుగర్, ఈసీజీ టెస్టులను ఉచితంగా నిర్వహించి వాటికి సంబంధించిన మందులను ఉచితంగా అందించినట్లు వారు తెలిపారు. రక్తదాన శిబిరానికి యువత ముందుకు వచ్చి బ్లడ్ డొనేషన్ చేయడం అభినందనీయమని అన్నారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అన్న బోధ సైదిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఈ క్యాంపు నిర్వహించడం జరిగిందని, ఆయన గ్రామంలో చేసే పలు సేవా కార్యక్రమాల నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ సభ్యులు గోదా శ్రీనివాస్ రెడ్డి, సురభి వీరబాబు, ముదిరెడ్డి ప్రదీప్ రెడ్డి, కొప్పిశెట్టి వాసు, నరేష్, ఎల్లయ్య బద్రి, సుమంత్, విజయ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగాన్ని కాపాడుకుందాం

**నవతెలంగాణ-గరిడేపల్లి**

విద్యుత్రంగం ప్రయివేటీకరణను ఆపాలని సీఐటీయూ ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికులకు కరపత్రాలను సీఐటీయూ జిల్లా నాయకులు మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేకవిధానాలు వినాశనకర విధానాలను అవలంబిస్తుందన్నారు. విద్యుత్ రంగంపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దాడి ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కాలంలోనే చండీగఢ్, ఉత్తర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో డిస్కములను ప్రయివేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, వెంకన్న, విజయ్, సుధాకర్, నరేష్, రాంబాబు, పాల్గొన్నారు.

## అమిత్షా రాజీనామా చేయాలని నిరసన

**నవతెలంగాణ-చింతలపాలెం**



పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ని అవమానపరిచి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమీషా రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సుందరమలేశ్వర్ రెడ్డి, శాఖ కార్యదర్శి జంగాల పుల్లయ్య, రెండో శాఖ కార్యదర్శి ఎస్ కె జాన్మియా, మండల కమిటీ సభ్యులు ఎర్రబోలు గోవింద్ రెడ్డి, ఎస్కే మస్తాన్, మస్తాన్, ఎస్కే సైదా, బ్రహ్మారెడ్డి, పుల్లారెడ్డి, పాల్గొన్నారు.

## మార్కెట్ నిర్వాహకులకు రైతులు సహకరించాలి

- తహసిల్దార్ శ్రీనివాసరావు

**నవతెలంగాణ-నూతనకల్**



మండల పరిధిలోని మాచనపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యపు కొనుగోలు కేంద్రాలను తాహసిల్దార్ శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తేమనిర్ధారణలో ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం రానందున కొనుగోలులో జాప్యం ఏర్పడిందని వెంటనే రైతులు స్పందించి ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి తూర్పాల పట్టి మార్కెట్ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలుకు సిద్ధంగా ఉంచి కొనుగోలు పూర్తి చేసుకోవాలని సూచించారు. వారి వెంట సీఈఓ సంపేట వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఇప్పల రమేశ్‌కు సేవా రత్న అవార్డు ప్రదానం

**నవతెలంగాణ-రాజపేట**

రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ నాయకులు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాజపేట మండల అధ్యక్షుడు ఇప్పల రమేష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తించి తెలంగాణ వికలాంగుల సాధన సమితి ఆధ్వర్యంలో ఇప్పల రమేష్‌కు హైదరాబాద్ రవీంద్రభారతిలో సేవారత్న అవార్డు అందచేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్, జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు,మెరుగు శివ,బండ జగన్, పొన్నంప్రసాద్, గొల్ల నాగరాజు, దీప్తి,గీతాంజలి, సుమిత్ర ఆనంద్, డాక్టర్ విజయ, భాస్కర్, సుధారాణి,. రత్నప్రభ, వేణు, లక్ష్మి, కవిత విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

**నవతెలంగాణ-వలిగొండరూరల్**

ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కేర్చి పల్లి నిర్వహించిన సివిల్ రైట్స్‌డేలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులను ప్రసాదించిందన్నారు.సామాన్య పౌరుల రక్షణతో పాటు ప్రజల అభ్యున్నతికి హక్కులు దోహదం కల్పిస్తాయన్నారు. గ్రామస్థులు దళిత వాడలను అభివృద్ధి చేయాలని కోరడంతో ఆయన పైఅధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పరుశరామ్, ఆర్ఐ మనోహర్, పంచాయతీ కార్యదర్శి పావని, పోలీస్ అధికారి శంకర్, అంగన్వాడీ టీచర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**



ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు శుభాకాంక్షలు తెలిపారు.2025వ ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు.నూతనఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో తో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని కలెక్టర్ అభిలషించారు.తనకు నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పుష్పగుచ్ఛాలు తేవొద్దన్నారు. అధికారులకు బొకేలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళు, ఇతర సామగ్రి ఇవ్వాలని సూచించారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు బొకేలు, పుష్పగుచ్చాలు తేవొద్దని, నోటుబుక్స్, తపెన్నులు, పెన్సిళ్ల వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

● కలెక్టర్ హనుమంతరావు

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**



మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి, మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలో నూతన మెనూ ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేశామని తెలిపారు.నాణ్యమైన వంట చేసిన ఏజెన్సీ సభ్యురాలు కవితను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ప్రతిరోజూ ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైనభోజనం అందించాలని ఏజెన్సీ సభ్యురాలను కోరారు. మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేస్తున్న ఏజెన్సీకి నిధులు త్వరలో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు.అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యను ఎలా బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో మాట్లాడుతూ మీరు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలో చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థులకు హితబోధ చేశారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జీపీఏలో 10/10 సాధిస్తే ఎమ్మెల్యేతో విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం చేస్తూ, వారి సమక్షంలో సైకిళ్ళు బహుమతిగా అందజేస్తామన్నారు. పదవతరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లాను ప్రథమస్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు.మంచిగా చదువుకుంటే మంచిభవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థానాలను చేరుకోవచ్చన్నారు.విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం వలన జ్ఞాపకశక్తి పెరుగుతుందని, దానివలన విద్యార్థులు చదువుపట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అండాలు, ఫుడ్ కమిటీ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిందే

**నవతెలంగాణ-రామన్నపేట**

దేశంలోని రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రెండు ప్రమాదంలో పడ్డాయని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ముఖ్యంగా న్యాయవాదులు ప్రధాన భూమిక పోషించాలని బార్ సోసియేషన్



అధ్యక్షులు ఎండి మజీద్, ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సేవ్ డెమోక్రసీ.. సేవ్ కాన్స్టిట్యూషన్ నినాదంతో ఐలూ ముద్రించిన ప్యాకెట్ క్యాలెండర్‌ను బార్ అసోసియేషన్ హాలులో ఆవిష్కరించారు. అనంతరం బార్ సోసియేషన్ సమావేశంలో వారు మాట్లాడుతూ న్యాయవాదులు రక్షణచట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ చేసుకున్న అడ్వకేట్స్ అందరికీ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.జూనియర్ న్యాయవాదులకు రూ.5వేల స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి కేమ రామదాసు, సీనియర్ న్యాయవాది దూశర్ల నరేందర్‌రావు, ఐలూ జిల్లా ఉపాధ్యక్షుడు పాలవంచ జగతయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి లింగయ్య, నాయవాదులు సుక్క శ్రవణ్‌కుమార్, గుంటోజు కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధికోర్సుల్లో ఉచిత శిక్షణ

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ కేంద్ర ప్రభుత్వ దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద పలు స్వయంఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ పీఎస్-ఎస్ఆర్ లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 నెలల కాల వ్యవధితో బేసిక్ కంప్యూటర్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్‌కు ఇంటర్మీడియట్ అకౌంట్స్ అసిస్టెంట్ కోర్సుకు బీకాం కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ కోర్సుకు ఇంటర్మీడియట్ ఆటోమొబైల్ టు వీలర్ కోర్సుకు పదవ తరగతి పాసై ఉండాలన్నారు.నాలుగునెలల కాలవ్యవధి సెల్‌ఫోన్, అండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ పదవ తరగతి ఐదు నెలల కలిగిన ఎలక్ట్రీషన్ కోర్సుకు ఐటీఐ లేదా పదో తరగతి నాలుగు నెలల వ్యవధిగల సోలార్ సిస్టం ఇన్స్టలేషన్ అండ్ సర్వీస్ కోర్సుకు పదవ తరగతి పాస్ లేదా ఐటీఐ కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు . అభ్యర్థులు 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని శిక్షణ కాలంలో ఉచిత భోజనంతో కూడిన వసతి.కల్పిస్తామన్నారు శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు తప్పనిసరిగా ఉద్యోగం కల్పిస్తామన్నారు.ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాసుపోర్టు సైజ్‌ఫొటోలతో జనవరి 28న కౌన్సెలింగ్‌కు నేరుగా హాజరుకావాలన్నారు.వివరాలకు 9133908000 లేదా 9133908 11కి సంప్రదించాలని తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు బోడో భాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆలేరు మండలం శ్రీనివాసపురం, కొలనుపాక ,రాఘవపురం, శ్రీనివాసపురం, పటేల్ గూడెం, గుండెగూడెం గ్రామాలను సందర్శించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను మంగళవారం అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్నభోజన కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మురిగాడి రమేష్ పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలు పోతున్నా పాలకులకు పట్టదా?

● ప్రభుత్వం వెంటనే స్పందించి అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**

అనేకమంది ప్రయాణికులు తమ కుటుంబాలకు బాధ్యత వహించే వాళ్ళు హైవేరోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోయిన తర్వాత అండర్‌పాస్ నిర్మాణం చేపడతారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. ఇప్పటికైనా అండర్‌పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ ఐటీఐ ముందు రెండవ రోజు నిరసన దీక్షలు నిర్వహించగా, దీక్షలకు ముఖ్యఅతిథిగా జహంగీర్ హాజరై మాట్లాడారు. రామకృష్ణాపురం, పెంచికల్‌పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి రాకపోకలు కొనసాగించడానికి అండర్‌పాస్ నిర్మాణం చేయకపోవడంతో తమ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని రాకపోకలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక రోడ్డు నిర్మాణం జరుగుతున్నప్పుడు ఆ రోడ్డు దాటి ఇతర గ్రామాలకు ప్రజలు ఏ విధంగా పోయి వస్తారో అనే ఇంగితజ్ఞానం కనీసం నాటి నేటి పాలకులకు లేదా అని అన్నారు.ఆయా గ్రామాల ప్రజలు తమ బతుకు తెరువు కోసం, విద్య కోసం, వైద్యం కోసం, ఉపాధి కోసం భువనగిరి పట్టణానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా తప్పదన్నారు.మరి ఇలాంటి పరిస్థితులలో సరైన రోడ్డు మార్గం లేకపోతే ఎట్లా వల్లా బతుకులు గడుస్తాయని ప్రశ్నించారు. ఈ రోడ్డు మార్గంలో అండర్‌పాస్ నిర్మాణానికి పెద్దఖర్చు కూడా కాదని అండర్‌పాస్ నిర్మాణానికి అనేక అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, కలెక్టర్, స్థానిక పార్లమెంట్ సభ్యులు





వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి అండర్‌పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి అండర్‌పాస్ నిర్మాణం జరిగే వరకూ ఆయా గ్రామాల ప్రజల ప్రక్షాళన తమ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ భువనగిరి పట్టణం హనుమాన్‌వాడకు సంబంధించిన అనేక మంది వృత్తిదారులు రాయి కొట్టుకొని కార్మికులు, పొలాల దగ్గరికి వెళ్లే రైతాంగం ఈ హైవే రోడ్డు దాటుతూ చాలామంది ప్రమాదాలకు గురయ్యారన్నారు.ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు.అనేకమంది ఆయా గ్రామాల సంబంధించిన ప్రజలు రోడ్డు దాటుతూ యాక్సిడెంట్స్‌లో 25 మందికి పైగా ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు.80 మందికి పైగా కాళ్ళు, చేతులు విరిగి క్షతగాత్రులుగా మారారన్నారు. వారి కుటుంబాలు కూడా నేటికీ అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు సంబంధించిన పెద్దలు ఐక్యంగా అండర్ పాస్ నిర్మాణం చేపట్టే వరకు పోరాటాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ,దయ్యాల నర్సింహ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశీల్‌గౌడ్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీటీసీ అబ్బగాని వెంకటేష్, యువజన సంఘం జిల్లా నాయకులు ర్యాకల శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్, రజక వృత్తిదారులసంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్,సీపీఐ(ఎం) మండల నాయకులు పెంచికల్‌పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సిలివేరి ఎల్లయ్య, రైతుసమన్వయ మండల మాజీ కన్వీనర్ కంచి మల్లయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీని, కన్వీనర్ సిలివేరి ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు మందడి సిద్ధారెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు సిలువేరు మధు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు సుబ్బురు పోషయ్య, కూకుట్లకృష్ణ, బోడ ఆంజనేయులు, ఏదునూరి వెంకటేష్, మచ్చ భాస్కర్, బోనగిరి సోమయ్య, బోనగిరి చంద్రమౌళి, పిట్టల కృష్ణయ్య, రాములు, భిక్షపతి పాల్గొన్నారు.

## సామాజిక విజ్ఞానకేంద్రాలు శాస్త్రీయ విజ్ఞానం పంచాలి

**నవతెలంగాణ-భువనగిరి**

సామాజిక విజ్ఞానకేంద్రాలు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచాలని ఏసీఎఫ్ గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు.డిసెంబర్ 31, 2024 నాడు ప్రజా ఉద్యమాల్లో ప్రాణాలర్పించి నవంబర్ 11, 2024 నాటికి 25వ వర్ధంతి పూర్తి చేసుకున్న రంగవల్లి 65వ జయంతి భువనగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ విజ్ఞానకేంద్రంలో మంగళవారం నిర్వహించారు.రంగవల్లి చిత్రపటానికి ఆమె పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మాట్లాడుతూ చదువుల తల్లి త్యాగాల కల్పవల్లి అయినా రంగవల్లి స్మృతిలో ఇలాంటి విజ్ఞానకేంద్రాలు ప్రజలకు శాస్త్రీయ పరిజ్ఞానం పంచాలన్నారు.సామాజికన్యాయం సాధించడంలో దళిత బహుజన శక్తులు కలిసికట్టుగా పయనించాలన్నారు.సామాజిక కాలచక్రంలో అణచబడ్డ కులాలన్ని సజాతీయులు అయినప్పటికీ వారంతా ఒకటి కాదన్నారు.అందులో ఉన్న వర్గాలకు ఫలితాలు దక్కడానికి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్న రిజర్వేషన్లను పంచుకోవడం న్యాయమైనదని తెలిపారు. మాల, మాదిగలు వర్గీకరణను అంగీకరించి మాల మాదిగల మధ్య వైషమ్యాలు మానుకొని అంటరానితనం, భూమి పంపిణీ లాంటి ఉమ్మడి అంశాలపై కలిసికట్టుగా



పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని అరుణోదయ రాష్ట్ర కోశాధికారి భాస్కర్‌నాయక్ సమన్వయం చేశారు.దళిత ఐక్యవేదిక కన్వీనర్ బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురపంగా శివలింగం, లంబాడీహక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి రాజేష్‌నాయక్, మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవేందర్ మాదిగ,బసవపురం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దాములూరి కృష్ణవేణి పాల్గొన్నారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాకుండా అడ్డుకోవాలని వినతి

**నవతెలంగాణ-రామన్నపేట**

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రామన్నపేటలో ఏర్పాటు చేయకుండా ఈ ప్రాంతం నుండి పారదోలుటకు అఖిలపక్షం చేస్తున్న ఉద్యమానికి బాసటగా నిలవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేనికి సాంబశివరావుకు సీపీఐ రామన్నపేట నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేండ్ల కింద లాజిస్టిక్‌పార్క్ పేరుతో భూములను కొనుగోలు చేసిన అధానీ కంపెనీవారు ఇప్పుడు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెడ్తామని అక్టోబర్ 23న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారన్నారు. అసలు ప్రాథమిక విచారణలోనే రిజెక్ట్ కావాల్సిన సిమెంట్ ప్రాజెక్టు అధికారుల అలసత్వం వల్ల, ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి వల్ల స్థాపించాలనే ఆలోచనవరకు వచ్చిందన్నారు.అయినా అఖిల పక్షాల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో ముక్తకంఠంతో వ్యతిరేకించిన మళ్ళీ వారు సిమెంట్ పరిశ్రమను నెలకొల్పేందుకు యత్నిస్తు న్నారని విమర్శించారు. స్పందించిన కూనంనేనికి జనవాసాలు మధ్య సిమెంట్ ఫ్యాక్టరీ ఎలా పెడతారని, ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకించిన తర్వాత వారు ఎలాంటి నిర్మాణం చేపట్టరాదన్నారు. తాను ప్రత్యక్షంగా పాల్గొం టానని, అదానీ గాని, ఎవరైనా గానీ, సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పనిచ్చే పరిస్థితిలేదని తెలిపారు.తాను కూడా అసెంబ్లీలో ప్రస్తావించి సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పకుండా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్, సీపీఐ రామన్నపేటమండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, భగవంత, గీతపనివారల మండల అధ్యక్షులు గంగాపురంవెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, రచ్చ యాదగిరి, నర్సింహాచారి, పల్లె మల్లేశం, పర్సా సుదర్శన్, రామచంద్రం, జగన్నాథం, గాలయ్య, ఎర్ర భిక్షపతి, పెండెంరవీందర్, అక్బర్, షరీఫ్ ఉన్నారు.



## గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలి

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికను గ్రామ సభల ద్వారా అర్హులైన వారికి ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు.మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన ప్రతి వారిని గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు.ఇప్పటికే గ్రామాలలో సర్వే నిర్వహించారని సర్వే ఆధారంగా ప్రతి లబ్దిదారునికి ఇల్లు నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వం చర్యలు





తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అర్హులైన వారి అందరికీ పింఛన్లు ఇస్తామని చెప్పి ఏడాదవుతున్నా నూతనంగా గ్రామాలలో ఎవరికి కూడా పింఛన్లు రాలేదన్నారు.తెలంగాణలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు పోచంపల్లి మండలవ్యాప్తంగా ఇప్పటికే అనేక సమస్యలు ఉన్నాయని, పోచంపల్లి నుండి బీబీనగర్‌కు వెళ్లి రహదారిలో జూలూరు-రుద్రవెల్లి మధ్యన బిడ్జి పనులు నత్తనడకన నడుస్తున్నాయని తెలిపారు.శివారెడ్డి గూడెం -దంతూర్ గ్రామాల మధ్యవంతెన నిర్మాణాలను కూడా అసంపూర్తిగా వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో హడావిడిగా పనులు ప్రారంభించి ఎన్నికల అయిపోయిన తర్వాతే పనులను గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి బిడ్జి పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి,మండల కమిటీ సభ్యులు నేలకంటి జంగయ్య, కలుకూరి భిక్షపతి,భిక్షపతి, కోట అశోక్, పాల్గొన్నారు.

## సీపీఐ నిర్మాణానికి ధర్మభిక్షం సేవలు వెలకట్టలేనివి

**నవతెలంగాణ-చౌటుప్పల్**

సీపీఐ నిర్మాణానికి బొమ్మగాని ధర్మభిక్షం సేవలు వెలకట్టలేనివని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ తెలిపారు. మంగళవారం పట్టణకేంద్రంలోని బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక వీరోచిత పోరాటాలు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నైజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడడంలో ధర్మభిక్షం అనేక త్యాగాలు చేశారని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికి ఇంటి స్థలాలు, సాగుభూములు పంపిణీచేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కేవీఎల్, నాయకులు బొమ్మగాని నాగభూషణం, పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, రామలింగం, వెంకటేశ్, నర్సింహా, సుధాకర్, రాములు, భిక్షపతి, పాండు, మంకులు, యాదయ్య, అశోక్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-ఆత్మకూరు ఎం**

మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలోని పందుల మల్లయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ, ఆ పార్టీ గ్రామ శాఖ కాలే మల్లేష్,నాయకులు గజ్జెల్లి శంకరయ్య, మిర్యాల బీరయ్య, కొత్తపెల్లి పెంటయ్య, కొత్తపెల్లి నర్సయ్య, కుసుమను సత్యనారాయణ, పరుశరాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నవతెలంగాణ కృషి అభినందనీయం

● 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

● సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**

ప్రజాసమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ చేస్తున్న కృషి అభినందనీయమని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నవతెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరిస్తూ ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు దోనూరు నిర్మల, మండల కార్యదర్శివర్గ సభ్యులు జెనిగల నర్సింహ, మండల కమిటీ సభ్యులు గుండు జంగయ్య, శాఖ కార్యదర్శులు గంగాదేవి భిక్షపతి, గుండు లింగస్వామి, పార్టీ సభ్యులు సుర్వి రామాంజయ్య,గుండు వెంకటయ్య,గుండు దశరథ, సుర్వి వెంకటేష్, సుర్వి చిన్నజంగయ్య త పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలని, పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని తహసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కాంప్లెక్స్, ఎస్టీ హాస్టల్, సోమవారం రాత్రి, మండలంలోని కొల్లూరు గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రాత్రివేళలో గిరిజన సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులను తరగతుల వారిగా పేరుపేరునా అకాడమీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటిబాలలే రేపటి పౌరులన్నారు. చదువులలో రాణించి, పాఠశాలలో,వసతిగృహంలో తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు.పదవ తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించేందుకు పలు సూచనలు చేశారు. పదవ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తానని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం హెచ్‌డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు, గిరిజన వసతిగృహం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

నిరంతరం విద్యార్థి సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని ఆసంఘం మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు పట్టణకేంద్రంలోనిత ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని, స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా పనిచేస్తూ ఎన్నో విజయాలు సాధించడం జరిగిందన్నారు. ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకెళ్తుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి బొనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు మాదానినవీన్, ఉపాధ్యక్షులు కంతివిక్రమ్, కమిటీసభ్యులు రాజ్‌కుమార్,సిద్దార్థ్,కళాశాల విద్యార్థులు ప్రియాంక, సింధు, ప్రవలిక,సంకీర్తన,వెంకటేష్,రవి భానుప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

● డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డి

**నవతెలంగాణ-ఆత్మకూరు ఎం**



ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకాంం, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పరిశుభ్రమైన పౌష్టికా హారం విద్యార్థులకు అందించాలని జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పీడీ టి. నాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు.పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన వసతులను పరిశీలించి , విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంంతరం గ్రామంలోని ఉపాధిహామీలో భాగంగా నర్సరీలో చేపడుతున్న మొక్కలపెంపకాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాములునాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, ఏపీఓ రమేశ్, ఉపాధ్యాయులు జట్ట రవీందర్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



**నవతెలంగాణ-భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. ప్రజా ఉద్యమాలకు ప్రజలు మేధావులు కలిసి రావాలన్నారు.రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా పాలన కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బస్వాపురం ప్రాజెక్టు, బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలను ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. అదానితో కుదుర్చుకున్న ప్రాజెక్టులను రద్దు చేసుకోవాలని కోరారు.

## ఐఎన్‌టీఎస్ లెవెల్ వన్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

పట్టణంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ టెస్ట్ ఒలంపియాడ్ మొదటి లెవెల్ వన్ లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మెన్ శ్రీధర్ విద్య తెలిపారు. గణితంలో 161 మంది, సైన్స్ లో 138 మంది, ఇంగ్లీషులో 52 మంది, జనరల్ నాలెడ్జ్ లో 23 మంది, రీజనింగ్ లో 23 మంది విద్యార్థులు ఫిబ్రవరి 2న జరగబోయే లెవెల్ 2 కి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పోటీ పరీక్షలు దోహదం చేస్తాయని అన్నారు. ఆయనతోపాటు డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, కోఆర్డినేటర్ నాగేంద్ర, డీన్ ఉపేంద్ర, ఇన్చార్జ్ గౌతం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిరుపేద వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలివ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

**నవతెలంగాణ-క్లాక్‌టవర్**



లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా భూమిలేని వ్యవసాయ నిరుపేద కార్మికులందరికీ రూ.12000 గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యం. వి.యన్ విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉపాధి హామీ చట్టం ద్వారా వంద రోజులు పూర్తిచేసిన కూలీలకు రూ. 12000 ఇస్తామని ప్రకటించడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఖండిస్తుందన్నారు. ఈ పథకంలో కేవలం ఉపాధి కూలీల మాత్రమే తీసుకుంటామని అనడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కార్మికులు 40 లక్షల మంది ఉంటే కేవలం 15 లక్షల మందికి మాత్రమే ఈ పథకం వర్తింపజేస్తామనడం నిరుపేదలను పథకానికి దూరం చేయడమేనని అన్నారు . గ్రామ ,వార్డు సభలు నిర్వహించి భూమిలేని వారిని గుర్తించి వారికి భూమిలేని కార్డు ఇవ్వాలని సూచన చేశారు. ప్రభుత్వ నిబంధనలను సవరించి గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు .ఇట్టి విషయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన నిరుపేదలకు పథకం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు దండంపల్లి సరోజ అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక తెలంగాణ చేతి వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న,ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి లు పాల్గొని వ్యవసాయ కార్మికులు చేస్తున్న పోరాటాలకు మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెంభిక్షం, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోలి నరసింహ కట్ట అంజయ్య ఉప్పల గోపాల్ తెలకలపల్లి శ్రీను లింగస్వామి శివ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**




సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు కాంగ్రెస్ అధికారంలోకి రాకముందుకు టీపీసీసీ అధ్యక్షునిగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి, సీపీఐ(ఎం) తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత 20 ఏండ్లుగా అరకొర వేతనాలతో ఎదుగు బదుగులేని జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఉద్యోగ భద్రత లేకపోవడం, గతంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గంటలోపే, టీ తాగేలోపే వారి సమస్యలను పరిష్కరించి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి, ఇప్పుడు మాట తప్పడాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులతో ఆర్థిక అంశాలపై చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాండరీ, తిరుపతి, నాయకులు నాగార్జున, కవిత, మోహనా చారి, బొల్లపల్లి స్వామి, దుర్గ, రవీందర్ రెడ్డి, యాకయ్య, రామయ్య, నరేందర్, నవనీత లు పాల్గొన్నారు.

# ఏండ్లు గడుస్తున్నా పంపిణీకి నోచని చిరువ్యాపారుల దుకాణాలు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**



పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ప్రభుత్వ హైస్కూల్ ప్రహరీని ఆనుకొని నిర్మించిన చిరు దుకాణాలు సముదాయం రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పూర్తయిన వాటిని వినియోగించాలా వద్దా? ఏ విధంగా పంపిణీ చేయాలనే విషయం మున్సిపాలిటీ ఎటు తేల్చలేదు. ఏ నిర్ణయం తీసుకోలేదు.దీంతో యథావిధిగా దుకాణాల సముదాయం ముందు వ్యాపారం నిర్వహించుకుంటూ వాహనదారులకు చిరు వ్యాపారులు అడ్డంకి కలిగిస్తూనే ఉన్నారు.ఈదుకాణాల నిర్మాణ దశలోనే ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని కొంతమంది కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.నాటి నుంచి నేటి వరకు దానిపై ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోకపోవడంతో కొందరు చిరువ్యాపారులు అనధికారికంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు .అవి ఉంటాయో ..పోతాయో తెలియక అనధికారికంగా వ్యాపారం చేసుకుంటున్న వారు కూడా తాత్కాలికపద్ధతిలోనే ఉపయోగించుకుంటున్నారు.రహదారి వెంట ట్రాఫిక్ ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో 2022 ఫిబ్రవరి నెలలో రూ.9.50 లక్షలతో 14 మినీ దుకాణాలు నిర్మించారు. రహదారుల వెంట వ్యాపారం చేసుకుంటున్న వారికి ఇవ్వాలనేదే వీటి లక్ష్యం నిర్మాణం చేసిన తర్వాత పురపాలక సంఘం పాలకవర్గంలో ఏకాభిప్రాయం రాక వాటిని చిరువ్యాపారులకు కేటాయించలేదు.దీంతో దాదాపు మూడేండ్లుగా నిరుపయోగంగానే ఉన్నాయి. ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల్లోను దుకాణాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడతాయని రోడ్డు విస్తరణ చేసిన ప్రయోజనం ఉండదని కొందరు వాదిస్తున్నారు.మరికొందరు అనధికారికంగా దుకాణాల ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు.అలా కాకుండా పురపాలక సంఘం కేటాయించి ఇస్తే సక్రమంగా ఉంటుందని మరి కొందరు అంటున్నారు.దీనిపై అధికార పార్టీలోను భిన్నస్వరాలు వినవస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో దీనిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది.ఈ దుకాణాలను చిరు వ్యాపారులకి ఇస్తారా లేక తీసివేసి ఫుట్‌పాత్‌ను వినియోగంలోకి తీసుకువస్తారా అన్నది తేలాల్సి ఉంది.దుకాణాలు నిరుపయోగంగా ఉండడంతో చిరు వ్యాపారులు వాటిముందు బండ్లుపెట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారు.దీనిపై మున్సిపాలిటీ పాలకవర్గం వెంటనే నిర్ణయం తీసుకొని అర్హులైన ఫుట్‌పాత్ వ్యాపారులకు ఈ దుకాణాలను కేటాయించాలని పలువురు చిరువ్యాపారులు మున్సిపాలిటీ పాలకవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నారు.మున్సిపాలిటీ వారు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

**లాటరీ పద్ధతిలో కేటాయించాలని కోరం**

దుకాణాల నిర్మాణాలు జరిగి సంవత్సరాలు గడుస్తున్నాయి.వాటిని చిరు వ్యాపారులకు లాటరీ పద్ధతిలో కేటాయింపులు చేయాలని కోరుతూ పాలవర్గం ముందు ప్రతిపాదనలు పెట్టాం. త్వరలో నిర్ణయం తీసుకొని వాటిని వ్యాపారులకు కేటాయించే అవకాశం ఉంది.

# జలాల్‌పూర్ చెరువు కట్టను సందర్శించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి**

మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామ శివారులో గల చెరువు కట్టను బువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరచు ప్రమాదాలకు అడ్డాగా మారిన చెరువు కట్ట మూలమలుపులను, ప్రమాదాలు జరిగిన స్థలాలను పరిశీలించారు. తరచూ ప్రమాదాలు డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ భాస్కర్‌రెడ్డిలు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రమాదాలు జరగకుండా చేయాల్సిన ఏర్పాట్లు అన్ని చేయాలని సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఆర్అండ్‌బీ డీఈ సుగంధర్, ఏఈ లింగయ్య, కాంగ్రెస్ నేతలు మోహన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, శ్రీనివాస్, అంజయ్య గౌడ్, జె శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు కర్ణకోటి శివాజీ

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు

**నవతెలంగాణ-కోదాడరూరల్**



పేదల కోసం పేద ప్రజల కోసం అనునిత్యం కమ్యూనిస్టు నాయకులు ఎనలేని త్యాగాలు చేస్తారని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో కర్ణకోటి శివాజీ 10వ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాటిని పరిష్కారం చేసేందుకు కమ్యూనిస్టులు నిరంతరం ఉద్యమాలు చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తారని తెలిపారు.ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ ఆ ఉద్యమంలో మరణించిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజల యొక్క మన్ననలను పొందుతారన్నారు.శివాజీ కోదాడ పట్టణంలో భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నిర్మాణం చేయడంలో అందె వేసిన చేయి అని, పేదవారికి ఏ కష్టం వచ్చినా.. నష్టం వచ్చినా అక్కున చేర్చుకొని వారికి సహాయం చేసే వారిని పేదవారి పట్ల అమితమైన ప్రేమతో మెలిగేవారని వారన్నారు.స్థానిక సమస్యలు పరిష్కారం కోసం అను నిత్యం పోరాటాలు చేసేవారని ఆ పోరాటంలో చనిపోయిన నాయకులు ప్రజల మదిలో కొనియాడుతారని శివాజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కంకణబద్ధులే కదలాలన్నారు.రాబోయే రోజులు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను పేద ప్రజలకు అమలు చేయాలని చేసే పోరాటంలో ప్రజలు కదలి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, సీనియర్ నాయకులు డాక్టర్ సూర్యనారాయణ, జుట్టుకొండ బసవయ్య,టౌన్ కమిటీ సభ్యులు కుక్కడపు నలిని,దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, షేక్ రెహమాన్, నక్కగోపి, పట్టణ నాయకులు సీహెచ్.బీమయ్య, దాసన్న, శ్రీనివాస్, జై.సాయికుమార్, శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఉపాధ్యాయుని పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

దళిత ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి స్వామిమాల ధరించి పాఠశాలకు వచ్చారని, స్కూల్లో పాఠాలు బోధించే సమయంలో ఆ స్కూలు ప్రధానో పాధ్యాయుడు రాములు చెయ్యి అకస్మాత్తుగా ఆ విద్యార్థికి తగిలిందని పేర్కొన్నారు.ఆ విద్యార్థి పాఠశాల నుండివెళ్లి స్వాములకు ప్రధానోపాధ్యాయుడు తనను కాలితో తన్నాడని చెప్పగా మరుసటి రోజు స్వాములందరు గుంపుగట్టుకుని స్కూల్ లోకి వెళ్లి నువ్వు ఒక దళితునివి అయ్యప్ప స్వామిని కాలుతోటి తన్నుతావా అని ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసి అతని దుస్తులను చింపి విద్యాబుద్ధులు నేర్పే ప్రధానోపాధ్యాయుడితో స్వాముల కాళ్లు మొ క్కించు కోవడం లాంటి చర్యలకు పాల్పడడాన్ని సామాజిక ప్రజాసంఘాలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరారు.

# దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం

**నవతెలంగాణ-చింతపల్లి**



మండలంలోని మాల్ వ్యవసాయ కమిటీ మాజీ చైర్మెన్, ,కాంగ్రెస్ జిల్లా నాయకులు దొంతం సంజీవ రెడ్డి మాతృమూర్తి దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండలంఅధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం వింజమూరు గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య, నాయకులు పూల యాదయ్య,దండేటికార్ ప్రసాద్,దండేటికార్ మోహన్,దండేటికార్ నర్సింగ్, బాదేపల్లి నీరంజన్,నిమ్మ శంకరయ్య,ఆరెకంటి మురళి,ఆరెకంటి భార్గవ్,ఆరెకంటి కుమార్,కర్నాటి జంగయ్య, కర్నాటి గోపాల్, గజ్జ నీరంజన్,మిడిదొడ్డి యాదయ్య, మిడిదొడ్డి వెంకటయ్య, ఆరెకంటి నర్సింహ్మ,ఎర్పుల సంజీవ, ఎర్పుల సాగర్,తదితరులు పాల్గొన్నారు.



# 'జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి'

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

ఈనెల 5,6.7 తేదీల్లో హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగే అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి వల్లంపట్ల వెంకన్న, ఆ పార్టీ మండల కార్యదర్శి ఎండి.సయ్యద్, జిల్లా యాదగిరిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో సంఘం కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు పూర్తి చేసుకున్నా అట్టడుగు వర్గాలైన దళితులు అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను నేటికీ దళితుల దరికి చేరడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా ఆర్థికంగా దళితులు ఆర్థికంగా, రాజకీయంగా నిర్మూలన కోసం ఎస్సీ సబ్‌ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి సుందర్, సైదులు, వల్లంపట్ల సుధాకర్, నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బడుగు అరుణ

**నవతెలంగాణ-చిట్యాల**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్గొండలో జరిగిన రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలలో సోమవారం జరిగిన నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలలో చిట్యాల మండలంలో ఆరేగూడెం ప్రాథమికోన్నత పాఠశాల పనిచేస్తున్న బడుగు అరుణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిట్యాల మండల శాఖ అధ్యక్షులు ఏశమల్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శి గడగోజు సతీష్ ఉపాధ్యక్షులు రంగా రామలింగయ్య, యం.జానకి, కోశాధికారి తోట చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పూర్వ జిల్లా కార్యదర్శి కుకుడాల గోవర్ధన్, పూర్వ సీనియర్ నాయకులు కాలం అనంతరెడ్డి, కొండ కింది అంజిరెడ్డి గార్లు అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**నవతెలంగాణ-క్లాక్‌టవర్**



నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి పెద్ద బండ సెంటర్ వరకు రోడ్డు వెడల్పులో భాగంగా ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇస్తూ వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం పెద్ద బండలోని ఆ పార్టీ కార్యాలయంలో శాఖ కార్యదర్శి పాక లింగయ్యతో కలిసి వారు విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం రోడ్డు విస్తరణలో భాగంగా అనేకమంది నిరుపేదలు ఇండ్లు కొలిపోవడం జరిగింది. ఇండ్లు లేక ఇల్లు కట్టుకోలేక అనేక ఇబ్బందులు ఇప్పటికీ పడుతున్నారు. గత ప్రభుత్వం రోడ్డు వెడల్పులో ఇల్లు కూలుస్తున్న సందర్భంలో ఇల్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూములు ఇండ్లు ఇస్తామని మొదటగా ఇండ్లు కోల్పోయిన వారికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పడం హామీ ఇవ్వడం కూడా జరిగింది. ఇప్పటివరకు వారికి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా ఇండ్లు ఇవ్వకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసినది గత ప్రభుత్వం. ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న సందర్భంగా రోడ్డు వెడల్పులో ఇల్లు కూలిపోయిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి పాక లింగయ్య నోముల యాదయ్య పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్‌లో ఉన్నటువంటి శ్రీకష్ణవేణి ఆంగ్ల మధ్యమ పాఠశాలలో విద్యార్థులు మంగళవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఆయా తరగతుల విద్యార్థిని, విద్యార్థులు సీఎంగా బి జీవన్ రాజు, డిప్యూటీ సీఎంగా ఏ సంజయ్. కలెక్టర్‌గా కే ధనలక్ష్మి, డీఈఓగా ఏ శివాత్మిక, పాఠశాల కరస్పాండెంట్‌గా ఏ రవళి, ప్రిన్సిపాల్ గా జె. దానేష్, మరియు విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా పాత్రను పోషించారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచినటువంటి విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి, ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డిలు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత ఉపాధ్యాయుడు పై దాడి హేయమైన చర్య

**నవతెలంగాణ-నకిరేకల్**

కులం, మతం, భక్తి ముసుగులో మతోన్మాద శక్తులు పాల్పడుతున్న దాడులను సామాజిక ప్రజాసంఘాలు, ప్రజాతంత్ర వాదులు ఖండించడంతో పాటు ప్రతిఘటించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ కోరారు. మంగళవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యబుద్దులు నేర్పే గురువులను పూజింపాల్సింది పోయి తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు, దళితుడు రాములు పై దాడీ చేసి అవమానించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వంగూరి వెంకన్న, మర్రి వెంకటయ్య, బుచ్చి రాములు, డి లింగయ్య, నాగయ్య, నాగార్జున, జమదగ్ని, మర్రి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**

సహస్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మంగళవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో సహస్రఫౌండేషన్ చేస్తున్న వివిధ సేవాకార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని డాక్టర్ శివప్రసాద్‌ను కొనియాడారు. గ్రామంలో ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే భవిష్యత్తులో ఫౌండేషన్‌ను ప్రజలు ఆదరిస్తారని తెలిపారు.డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ కలెక్టర్ హనుమంతరావు వెన్నుతట్టి ప్రోత్సహిస్తే మరింత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.

# పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి

- టప్రా జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి అంజయ్య

**నవతెలంగాణ-చౌటుప్పల్**



పెన్షనర్స్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పెన్షనర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి అంజయ్య డిమాండ్‌చేశారు.మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో టప్రా సంఘం ఆధ్వర్యంలో 2025 సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఏటీఓ కృష్ణమోహన్, ఎస్‌టీఓ బి.శ్రీనివాస్ చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అవ్వారు గోవర్ధన్, సత్తయ్య లక్ష్మయ్య, యాదయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**నవతెలంగాణ-తుర్కపల్లి**

మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ,జిల్లా అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్ అన్నారు .మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మధ్యాహ్నభోజనం అమలు తీరును, పాఠశాలలో పాఠ్య తరగతులు, బోధనవిధానాన్ని, పాఠశాలలో టాయిలెట్స్ వసతులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంస్వరూపారాణి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పంచాయతీ క్యాదర్శి నర్సింహ, కారోబార్ స్వామిగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జనవరి 01, 2025 | www.navatelangana.com

## టాప్రా క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నకిరేకల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు వై కృష్ణారెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బి ప్రకాష్ రావు, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టేటి కృష్ణయ్య, ప్రతినిధులు బి నర్సింహారెడ్డి, జె. బృగు మహర్షి, పి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి కుక్కర్ అందజేత

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని జక్కల వారి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు దోటి మహేష్ యాదవ్ కుమారుడు హర్షిత్ యాదవ్ జన్మదిన సందర్భంగా మంగళవారం ఆ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి కుక్కర్ ను అందజేశారు . కుక్కర్‌ను అందజేసిన మహేష్ యాదవ్ ను గ్రామ మాజీ సర్పంచ్ జక్కల శీను యాదవ్ ,అంగన్వాడీ టీచర్ అభినందించారు . ఈ కార్యక్రమం రావుల శ్రీను , జక్కల అశోక్ , దోటి మహేష్ , జక్కల సైదులు, రావుల శివ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థినులు కష్టపడి చదవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి సెక్షన్ ఈ-3 ఈ 1లకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. 10వ తరగతి ఈ-3 సెక్షన్లో గణితం పై ముఖ్యంగా సంభావ్యత పై విద్యార్థినులను ప్రశ్న, జవాబులు అడగడమే కాకుండా, బోర్డుపై లెక్కలను వేసి సమాధానాలను రాబట్టారు. మీకు ఏ సబ్జెక్టు అంటే ఇష్టం? ఏ టీచర్ ఇష్టం? ఎంతమంది హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారని? పాఠశాలలో విద్యాబోధన ఎలా ఉందని? భోజనం ఎలా ఉందని? తదితర వివరాలన్నింటిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పాఠశాల వంటగదిని తనిఖీ చేశారు. వంటగదిలోకి, బల్లులు, పురుగులు వంటివి రాకుండా కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని హెచ్ఎం విజయ కుమారిని ఆదేశించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్లో ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినిలతో మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, పదవ తరగతి అన్నింటికి పునాది వంటిదని చెప్పారు. సమయం వృధా చేసుకోకుండా అన్ని అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పాఠశాల హెడ్మాస్టర్‌తో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య, విద్యా బోధన, భోజనం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఆమె వెంట జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి ,మండల విద్యాశాఖ అధికారి బాలు, తదితరులు ఉన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలివ్వాలి



నవతెలంగాణ-వలిగొండ

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలిస్తామని చెప్పి సంవత్సరం పూర్తయిన నేటికీ డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే పథకం విధి విధానాలు ప్రకటించి అర్హులైన పేదలందరికి రూ. 12వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయకార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కోశాధికారి సంగిశెట్టి కిష్టపర్ మంగళవారం డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబు కార్డు ద్వారా వంద రోజులు పని చేసిన కుటుంబానికి రూ.12 వేల స్కీముకు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని కోరారు.లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కోరారు.వివిధ కారణాల చేత జాబు కార్డు లేని పరిస్థితి ఉన్నదని, దాని ఆధారంగానే లబ్దిదారులను ఎంపిక చేయడమనేది సరికాదన్నారు.ఈ ఆలోచనకు ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పి గ్రామసభలు నిర్వహించి భూమిలేని ప్రతి కూలీని, పేదలను ఈ స్కీంకు ఎంపిక చేయాలని కోరారు.గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ రూ.12 వేల స్కీమ్ అమలులో పారదర్శకతను పాటించాలన్నారు.భూమిలేని పేదలందరికి పథకాన్ని వర్తింపజేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి భిక్షపతి,కొండే కిష్టయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గర్దాసు నర్సింహ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ద్యానబోయినయాదగిరి,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, వ్యవసాయకరణ సంఘం నాయకులు వేముల లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మైసోళ్ల నరేందర్,వేముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## చండూరు
## పోలీస్ స్టేషన్ తనిఖీ

నవతెలంగాణ-చండూరు

స్థానిక పోలీస్ స్టేషను డీఎస్పీ శివరాంరెడ్డి వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, కేసుల వివరాలు, ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌కి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా, ఫ్రెండ్లీప్ పోలీస్‌గా ఉండాలని సూచించారు. గంజాయి మాదకద్రవ్యాల పై, మండలాలలో ప్రత్యేక నిఘ పెట్టాలన్నారు. అనంతరం ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో చండూరు సీఐ వెంకటయ్య, ఎస్సై వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సుల సంఖ్య పెంచాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ డిపో బస్సుల సంఖ్య పెంచాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం బస్‌డిపోలో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం డీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నిమ్మల పద్మ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు పెట్టి, బస్సుల సంఖ్య కుదించడం సరికాదన్నారు. ప్రతి గ్రామానికీ బస్సు నడిపించాలని కోరారు. అనంతరం డీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాళ్లు పంతెనబోయిన జ్యోతిరెడ్డి, మాల లక్ష్మమ్మ, తంగిరాల సైదమ్మ , అలివేలు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## నృసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి

శ్రీలక్ష్మీనర్సింహాస్వామి నిత్యకల్యాణం మంగళవారం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు.కల్యాణానికి పీటలపై సిహెచ్.నిర్మల, చంద్రాహరీష్, బోనాలగణేష్, కల్యాణిదంపతులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# 'విద్యుత్ ఏఈ పై చర్యలు తీసుకోవాలి'

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

ఓ మాజీ ప్రజా ప్రతినిధి నుండి డబ్బులు తీసుకుని గుట్టు చప్పుడు కాకుండా రైతుల పొలాల మీదుగా ఉన్న 11 కెవి విద్యుత్ లైన్‌ను వేరే పొలం రియల్ ఎస్టేట్ వెంచర్ ప్లాట్ల మీదుగా మార్పించిన విద్యుత్ శాఖ ఏఈ దేవిజీనాయక్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు, వినియోగదారులు కోరారు. మంగళవారం స్థానికంగా వారు మాట్లాడుతూ కొత్త బాయిగ్రామ సమీపాన ఉన్న రైతుల పొలాల మీదుగా ఉన్నటువంటి 11 కెవి విద్యుత్ వైర్ ను కొత్త బాయి గ్రామ ఓ మాజీ ప్రజాప్రతినిధి వెంచర్ ప్లాట్ లోకి మార్చడంతో రైతులకు ఇబ్బందిగా ఉందని విద్యుత్ లైన్ ను మార్చినవ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు, వినియోగదారులు సంబంధిత శాఖ ఏఈకి చెప్పిన పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈవిషం పై పలుమార్లు అడగగా 'మీరు ఏం చేసుకుంటారో చేసుకోరి' అని అంటున్నాడని పేర్కొన్నారు. పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో విద్యుత్ సమస్యతో ఇంట్లోని విలువైన పరికరాలు కాలిపోతున్నాయని పలుమార్లు చెప్పినా పట్టించుకోకుండా మాకు ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని చెప్తూ వస్తున్నాడే తప్ప మరమ్మతులు చేపట్టడం లేదని ఆరోపిపంచారు. దీంతో సదురు ఓ జర్నలిస్టు చేసేదేమీ లేక పదివేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సహాయంతో బంజర్ కేబుల్ వైర్‌ను ఏర్పాటు చేసుకున్నట్టు తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలను పట్టించుకోకుండా డబ్బులు తీసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ లైన్ ను మార్చినసదరు అధికారిపై, వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**ఏఈ దేవిజ నాయక్ వివరణ**

మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఓ వ్యక్తి విద్యుత్తు లైను మార్చింది వాస్తవమే. అతని వద్ద డబ్బులు తీసుకున్నారనడం తప్పు. మాకు సమాచారం ఇవ్వకుండా లైన్ ను మార్చిన వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్లో గతంలో ఫిర్యాదు చేశాం.. అతనిపై చర్యలు తీసుకుంటాం.

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్ర డైయిరీ చైర్మెన్‌గుత్తా అమిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదరణ వృద్ధాశ్రమంలోని 25 మంది వృద్ధులకు దుప్పట్లు ,పండ్లు ,బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, తెరెట్ పల్లి హనుమంతు ,రంగా వెంకన్న, శీలా సత్యనారాయణ ,గజ్జల భాస్కర్ ,కొండూరు నారాయణ, కుక్కల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఇంటర్ విద్యార్థి అదృశ్యమైనట్టు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్‌రోడ్డులో నివాసముంటున్న బోడ ఇస్తారి కుమారుడు బోడ శివచరణ్ కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం (బైపీసీ)చదువుతున్నాడు. రోజువారీగా కళాశాలకు వెళుతూ 28 -12-2024 శనివారం నాడు తిరిగి కళాశాల నుండి ఇంటికి రాలేదు. ఆచూకీ తెలవకపోవడంతో తండ్రి ఇస్తారి మంగళవారం టూ టౌన్‌లో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ కుమారుడి ఆచూకీ తెలిస్తే ఫోను నెంబర్ కు 9441582004 తెలపగలరని తల్లిదండ్రులు కోరారు.

## ఒక పక్కా రోడ్డు విస్తరణ...మరో పక్కా ఆక్రమణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



కోట్ల రూపాయల వ్యయంతో ఒక వైపు రోడ్ల విస్తరణ పనులు సాగుతుండగా, మరో వైపు ఉన్న రోడ్డుపై మెట్లు, మ్యాన్ హెూల్స్ నిర్మిస్తున్న తొలగించే నాథులు కనపడటం లేదు. పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు, భారీ ట్రాఫిక్ ఉన్న చర్చి రోడ్డుపై మెట్లు, మ్యాన్ హెూల్స్ నిర్మించి 33 అడుగులే ఉన్న రొడ్డును మరింత ఇరుకు చేశారు. రెండడుగులు ముందుకు వచ్చి నిర్మించారని వార్త దినపత్రికల్లో ప్రచురించగా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి తొలగించారు. మళ్లీ నిర్మాణం చేశారని లాడ్జి యజమాని చర్యపై ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. తొలగించినా మళ్లీ నిర్మించడమేమిటి అని అంటున్నారు.

## సీపీఐ బహిరంగ సభ విజయవంతం చేసినందుకు అభినందనలు : నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఐ శత వసంతాల బహిరంగ సభను విజయవంతం చేసినందుకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మంగళవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. బహిరంగ సభకు ముందు గడియారం సెంటర్ నుంచి ఎన్‌జీ కాలేజీ మైదానం వరకు యువతి, యువకులు ఎర్రచొక్క, చేతిలో ఎర్ర జెండా తో నిర్వహించిన కవాత్ ప్రదర్శనతో అరుణా వర్ణం పులుముకొని నూతన ఉతేజంనింపిందని పేర్కొన్నారు. కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపుతూ కమ్యూనిస్టులకు పూర్వ వైభవంతో పాటు ఉద్యమ కార్యచరణకు ఈ వేదిక నాంది పలుకుతుందని తెలిపారు

## ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధీర్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-పెద్దవూర



మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా నారా బాత్తోజు సుధీర్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవోగా పని చేసిన ఉమాదేవీ నాలుగు నెలలు సెలవులో గత నెల 20న లండన్ వెళ్లారు. గత నెల 25 నుంచి మండల ఎంపీఓ సుధీర్ కుమార్ కు ఇన్‌చార్జి ఎంపీడీఓ గా జిల్లా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా సూపరిండెంట్ హాఫిజ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయసిబ్బంది ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధీర్ కుమార్‌ను సన్మానించారు.

# 'విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలి'

రనవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నలగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లపై చర్య తీసుకోవాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలను అభివృద్ధి పరచడం కోసం కృషి చేస్తుంటే వైద్యులు మాత్రం సకాలంలో ఆసుపత్రిలో సరియైన వైద్యం అందించక చిన్నారులు, బాలింతలు చనిపోతున్నారు. చిన్నపిల్లల ఆసుపత్రికి సంబంధించి ఎమర్జెన్సీ కేసులు మాత్రమే ఓపి ఇచ్చి వైద్యం చేస్తున్నారు మిగతా వారికి ఓపి ఇవ్వడం లేదన్నారు కావున కలెక్టర్ నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ దీనిపై విచారణ చేయాలని డిఎంహెచ్ఓ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ నాయకులు పాలాది కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా వైద్య పరీక్షలు నిర్వహించాలి

● భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు

నవతెలంగాణ-రామన్నపేట



లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు సిఎస్ఐ హెల్త్ కేర్ సంస్థ నిర్వహించే వైద్య పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని, తూతూ మంత్రంగా చేయడం సరి కాదని భవననిర్మాణకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు గోరిగే సోములు డిమాండ్ చేశారు.మండలంలోని మునిపంపులలో గ్రామపంచాయతీ కేంద్రంలో భవననిర్మాణకార్మికులకు జరిగే వైద్యపరీక్షల కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ లేబర్‌కార్డు ఉన్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి సీఎస్ఐ అనే ఏజెన్సీ వైద్య పరీక్షలు నిర్వహించడంలో లోపంగా ఉందన్నారు. నిబంధనను తుంగలో తొక్కి కేవలం ఒకే ఒక ల్యాబ్ టెక్నీషియన్‌తో రక్త సేకరణ చేస్తూ కనీసం రిపోర్టులు కూడా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ఒక డాక్టర్, 12 మందితో పరీక్షలు నిర్వహించాల న్నారు. కార్మిక శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఏజెన్సీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు బూడిద భిక్షం, శాఖ కార్యదర్శి నోముల రమేష్, అప్పం సురేందర్, తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

● ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రతినెలా చివరి రోజున జరిగే పౌరహక్కుల దినోత్సవాన్ని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అది మంచిపద్ధతి కాదని ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక రోజు ముందే గ్రామంలో చాటింపు చేయించాలని, సమస్యలు పరిష్కారం కోసం అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కొందరు అధికారులు ఇతరత్రా పనులతో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. గ్రామం ఎస్సీ, ఎస్టీలో శ్మశానవాటికలో మౌలికవసతులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కల్యాణ్, రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భద్రయ్య ఏఎస్‌డబ్ల్యూఓ వసంతకుమారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, సోషల్ వర్కర్ కొడారి వెంకటేష్, హెచ్‌డబ్ల్యూఓ ఆనంద్, గ్రామస్తులు అన్నంపట్ల కృష్ణ, పల్లెర్ల వెంకటేష్, రాసాల వీరయ్య, పోచయ్య, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోరెడ్డికి సంతోష్‌రెడ్డికి పితృవియోగం

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లి మండలకేంద్రానికి చెందిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పీఏబోరెడ్డి సంతోష్ రెడ్డి తండ్రి బోరెడ్డి సంజీవరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయన మృతదేహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ధనావత్ శంకర్ నాయక్, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి ,తుర్కపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పనిగట్ల సుదర్శన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాల రఘు, సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, బొల్లారం జగదీష్, జర్నలిస్టులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

● రోడ్లు ఊడ్చుతూ నిరసన

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గూరి కృష్ణ బొమ్మగాని రాజు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న జరిగిన చర్చలు నిరాశను మిగిల్చాయాని , రెగ్యులర్ చేస్తూ జీవో ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదని విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమ్మెకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీ కృష్ణ, పట్టణ కార్యదర్శి సూర్య తేజ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, నీలాంబరి, గుమ్మల మంజులారెడ్డి, సావిత్రి, పుష్పలత, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన దైనందిని, కాలమానిని, అధ్యాపక దర్శిని లను టీఎస్ యుటిఎఫ్ నకిరేకల్ డివిజన్ కార్యాల యంలో మంగళవారం రాత్రి ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్, శాలిగౌరారం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రాకేష్, కె.రవి కుమార్, కేతేపల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి.జయసాగర్, సీనియర్ నాయకులు పి.తిరుమలయ్య, బి.వేణుగోపాల్, ఎన్.సత్యనారాయణ, యం.డి.రఫీ, బాలాజీ, బి.శ్రీనివాసులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

రాజపేట : మండలంలోని పుట్టగూడెం తండాకు చెందిన గుగులోతు వీరునాయక్ భూక్యా సూర్యనాయక్ మంగళవారం మృతి చెందారు. వారి కుటుంబానికి మంగళ వారం కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రామ్‌జీనాయక్ 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మన్య నరసింహ, రమేష్, సీతారాం, చందునాయక్, రవి, రాజు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం టంగుటూరు కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో పద్మశాలిసంఘం సభ్యుల ఆధ్వర్యంలో శామల సత్య ఋషి అధ్యక్షతన మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఎలగందుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా అందే రాములు, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగాసామల సత్య ఋషి, సహాయ కార్యదర్శిగా దాసి ఏసుఋషి, డైరెక్టర్లుగా ఎలగందుల ఉమా ఋషి, ఎలగందుల విష్ణు, చింతకింది రమేష్, గణపురం నర్సింహులు, ఎలగందుల వెంకటేశ్వర్లు, ఎలగందుల నాగరాజు ఎన్నికయ్యారు. పద్మశాలి పాలకవర్గానికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బింగినర్సింహులు, కందగట్ల నరేందర్,బేతి రాములు,చింతకింది రామానుజం, చిట్టిమిళ్ల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్న కౌన్సిలర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళ సర్వేలో 17వ వార్డు కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మీ కృష్ణయాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం మాట్లాడారు. 273 మంది సభ్యులకు గాను ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా , 251 మంది సభ్యులు సర్వేలో పాల్గొన్నట్లు తెలిపారు. వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముగిసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాడూరి ఆంజనేయులు, డాకూరి ప్రకాష్, చిన్నగారి జ్యోతి, తాడూరి బాలమల్లయ్య తాడూరు గణేష్, తాడూరి అశోక్, సర్వే ఆఫీసర్ భాను పాల్గొన్నారు.

## ఆరుట్ల కమలాదేవి 24 వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బుధవారం రైతాంగ పోరాట సమరయోధురాలు, మాజీ శాసనసభ్యులు ఆరుట్ల కమలాదేవి 24వ వర్ధంతి సభ ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి పోనబోయిన రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పార్టీలకు చెందిన సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభ విజయవంతం చేయాలని కోరారు.

## వరాహక్కుల దినోత్సవం పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలం టంగుటూరు గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం పై అవగాహన సదస్సు ఆర్ఐ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్యాంగంలో పౌరులకు కల్పించబడిన హక్కుల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఆనంద్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారి సమర్ధుడైతే..అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అధికారి సమర్ధుడు ఉంటే ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమపథకాలు ప్రజలందరికీ అందుతాయని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తహసీల్దార్‌గా పనిచేసే పదవి విరమణ పొందిన మహేందర్‌రెడ్డి సమర్ధవంతంగా నీతి నిజాయితీగా ఉద్యోగ విధులు నిర్వర్తించారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, డీఎస్‌డి ఎఫ్ టి నాగిరెడ్డి, ఆర్డీవోలు శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి ఎం ఉపేందర్ రెడ్డి, మినిస్టర్ చాంబర్స్ అధ్యక్షుడు ఏం. ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఆర్.ఐ వెంకటోర్‌రెడ్డి, ఏం. మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నేతలు తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి, తాసిల్దార్లు శ్యాంసుందర్, కృష్ణ, అంజిరెడ్డి, దేశనాయక్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు పై. సత్యనారాయణ, ఆర్ నరసయ్య ప్రసంగించారు. తనను ఇంతగా సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని పదవి విరమణ పొందిన మండడి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి

టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాస్ రావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కప్సు రాజు వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లేటి వెంకటయ్య, కోశాధికారి రాస మల్ల శ్రవణ్ కుమార్, గ్యార సంపత్ శంకరయ్య తెలంగాణ మోడల్ స్కూల్ పి జి టి ,ఎం. వెంకటేశ్వర్లు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

## బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గ తిరుమలగిరిసాగర్ మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్, శ్రీవైష్ణవి కన్‌స్ట్రక్షన్ చైర్మెన్,పేదల పాలిట పెన్నిధి బుసిరెడ్డి పాండు రంగారెడ్డి మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రజలకు, యువకులకు మేధావులకు, అధికారులకు, మిత్రులకు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి, ఈ నూతన సంవత్సరం లో అందరు సుఖ సంతోషాల తో ఆయు, ఆరోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు, ఈ నూతన సంవత్సరం మీరు తల పెట్టిన ప్రతిపనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నామని అన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-క్రాక్‌టవర్

బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం హైదరాబాదు బీసీ భవనంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణుడు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.. జిల్లా అధ్యక్షులుగా మండలి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా పెండెం శ్రీనివాసులు, జిల్లా కోశాధికారిగా నల్లబోతు శ్రీనివాస్, యాదవ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శిరందాసు రామదాసు, పందగ ఏడుకొండలు, ఆవుదొడ్డి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఏఐవైఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ డివిజన్ గౌరవాధ్యక్షుడు, టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.మణి, టి.సుధాకర్, కబీర్, జాని, రామకృష్ణ, సంతోష్, బాలాజీ, శోభన్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పీ ఈఈ లక్ష్మణ్‌బాబు సస్పెన్షన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ఎన్ఎస్‌పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్‌బాబును సస్పెండ్ చేస్తూ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ప్రకటించారు. హైదరాబాద్ జలసౌధాలో జరిగిన నల్లగొండ పార్లమెంటరీ ఇరిగేషన్ రివ్యూ మీటింగ్‌లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఈఈ లక్ష్మణ్‌బాబు పై ఫిర్యాదు చేశారు. లక్ష్మణ్‌బాబు స్థానికంగా అందుబాటులో ఉండడం లేదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, లిఫ్ట్ పనుల్లో అలసత్వం వహిస్తున్నాడని, నీటిపారుదల వ్యవహారంలో నిర్లక్ష్యంగా ఉంటున్నాడని ఫిర్యాదు చేయడంతో స్పందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈఈ లక్ష్మణ్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సస్పెండ్ చేశారు.

# 2024వ సంవత్సరం నా జీవితంలో మరువలేనిది

● ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2024లో నాకు రాజకీయంగా మంచి అవకాశం వచ్చింది. ఒక పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందానని తెలిపారు. 2024 భువనగిరి నియోజకవర్గ ప్రజలు నాపై చూపించిన ప్రేమను మరువలేనన్నారు. కేటీఆర్ 2024 గురించి ముచ్చటగా మూడు ముక్కలలో ఆయనకు వచ్చిన ఇంగ్లీషులో చెప్పారన్నారు. 3డి అనే పేరుతో కాంగ్రెస్ పాలన మీద వ్యంగ్యంగా ఒక ట్వీట్ చేశారన్నారు. గత 10ఏండ్ల పాలనలో మీ నాన్న కేసీఆర్ మోసం పనులు చేశారన్నారు. ఈ ఒక్క ఏడాది కాంగ్రెస్ పాలనలో మోసం జరగలేదన్నారు. నీళ్లు, నిధుల, నియామకాలు కావాలని ఎంతోమంది ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల బలిదా నాలతో తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మీరు ఇవ్వలేకపోవడం, గ్రూప్1, గ్రూప్2 పరీక్షలు కూడా నిర్వహించలేని దుస్థితిని మోసం అంటారన్నారు. ఢిల్లీ వెళ్లి అవినీతి లిక్కర్ వ్యాపారంలో కూరుకుపోయిన కుటుంబం మీదని ఆరోపించారు. ఒక సంవత్సర మా పాలనలో పది రోజులు కూడా సెలవు తీసుకొని సీఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు.

## మధ్యాహ్నభోజనం పరిశీలన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

లింగోజిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చౌటుప్పల్ మండల తహసీల్దార్ శివకోటి హరికృష్ణ మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఏ రోజు మెనూ ఆరోజు తప్పక పిల్లలకు వడ్డించాలన్నారు. అనంతరం వంటసామగ్రిని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. మంచిగా వండుతున్నారా? కూరలు బాగున్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చక్కగా భోజనాలు ఉన్నాయని సమాధానం చెప్పారు. మధ్యాహ్న భోజన రిజిస్టర్లు, రికార్డులు, విద్యార్థుల హాజరు పరిశీలించారు.అదే విధంగా పాఠశాలల ఆవరణ పరిశుభ్రత, వంటగది ఆవరణ పరిశుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఇంత పెద్ద గ్రౌండ్లో పిల్లలు చదువుకోవడం పిల్లల యొక్క అదృష్టం అన్నారు. పాఠశాలలో మంచి నీటి వసతి, హ్యాండ్ వాష్ వసతి, వాష్ రూమ్ వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, ఎమ్మార్వో హరికృష్ణ గారు పిల్లల తో సహ పంక్తి భోజనం చేసి విద్యార్థులను ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు.వంట వాళ్ల యొక్క వేషాధరణ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపినటువంటి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులందర్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, పురుషోత్తమాచారి, విజయలక్ష్మి, అనిల్ కుమార్‌రెడ్డి, దేవేందర్,పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలకు వెళ్లే దారిలో ..

## రోడ్డుకు ఇరువైపులా కంచెలు ఏర్పాటు చేయాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

దేశంలో విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతు, విద్యార్థుల పోరాటాల వేగుచుక్కగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు.మంగళవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావదినోత్సవాన్ని పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు.స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ఆవిష్కరించడం జరిగింది, షాహిద్ భగత్ సింగ్ నివాళులర్పించి మాట్లాడారు. విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.ఈ పోరాటంలో చాలామంది విద్యార్థి నాయకులను కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికీ మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడా తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో, భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామన్నారు. ప్రయివేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు మంచర్ల మధు, మండల నాయకులు బొడిగెవికాస్, మహేష్, చరణ్, రజిత, పుష్ప, పూజ, నిఖిత,అ ఖిల తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అన్నం వండి వడ్డించడంలో నిర్లక్ష్యం వహించొద్దు

నవతెలంగాణ-రామన్నపేట

పాఠశాల వసతి గృహాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి వడ్డించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్ హెచ్చరించారు. మధ్యాహ్న భోజన తనిఖీలో భాగంగా మండలంలోని ఇస్కిల్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. పాఠశాల విద్యార్థులతోకలసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ,అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

నవతెలంగాణ-చండూరు

మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలోమంచికంటి గోపమ్మ మెమోరియల్ మండల పరిషత్ ప్రాథమిక లయన్ మదన్మోహన్ రెపాల దాతత్వంతో విద్యార్థులకు రూ.10వేల విలువగల క్రీడా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా లయన్ రెపాల మదన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అలాగే శారీరక శౌష్టం కోసం ఆటలను ఆడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ పిచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, గంగాధర్, శ్యామ కుమార్, చౌకిసింగ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల శ్రీనివాస్ కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడడంతో ఆ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు తెలియజేశారు.వెంటనే ఆయన స్పందించి 250,000 రూపాయల చెక్కును మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. వారి కుటుంబసభ్యులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేకు ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి భిక్షపతిగౌడ్,మాజీ ఉపసర్పంచ్ మోటె రమేష్, గంగాదేవి హనుమంత్, దశరథ,ఎస్సీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముదుగుల కుమార్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## హక్కులకు భంగం కలిగించొద్దు

నవతెలంగాణ-మునగాల

సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించవద్దని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు. మంగళవారం జగన్నాధపురంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా హక్కులకు ఆటంకం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్ప వని హెచ్చరించారు.కులవివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలన్నారు.అన్ని కులాల వర్గాల వారు సోదరభావంతో మెలగాలని కోరారు.ఇంకా చట్టాలు హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారవరపు రామారావు,ఏఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్రా అనిత, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టైలు,బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని తుర్కపుపులగూడెం ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు నవోదయ పాఠశాల ఉపాధ్యాయులు పాతులోత్ అమర్‌సింగ్ విద్యార్థులకు మంగళవారం సొంత ఖర్చులతో టైలు, బెల్టులు, ఐడీ కార్డులు డొనేషన్ చేశారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి తరి రాము వారిని అభినందించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ గ్రామంలోని అందరు విద్యార్థులు ఇదే పాఠశాలలో చదవటం అభినందనీ యమని, పక్కనే వున్న జవహర్ నవోదయ స్కూల్ నుండి ఉపాధ్యాయుల పిల్లలు ఈ పాఠశాలలో చదవటం మన ప్రభుత్వ పాఠశాల గొప్పతనం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయుడు శిగ మహేశ్,నవోదయ పాఠశాల గణిత ఉపాధ్యాయులు అమరలింగాచారి, విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.